7న అన్నమయ్య ప్రాజెక్టు సందర్శన

సీపీఐ అన్నమయ్యజిల్లా కార్యదర్శి పి.ఎల్. నరసింహులు

విశాలాంధ్ర -రాజంపేట: అన్నమయ్య ప్రాజెక్టు వరదల కారణంగా కొట్టుకొని పోయి రెండు సంవత్సరాలు అయిపోయినా ఎటువంటి పురోగతి చెందింది అనే దానిపై ఈనెల 7వ తేదీ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో సందర్శించాలని శుక్రవారం ఉదయం ఈ సికిందర్ అధ్యక్షతన జరిగిన సిపిఐ రాజం పేట నియోజకవర్గం కార్యవర్గ సమావేశం తీర్మానం చేయడం జరిగింది. సమావేశాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు మాట్లాడుతూ 2001 సంవత్సరంలో వరదలతాటికి కొట్టకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టు ఇంత వరకు ఎటువంటి పురోగతి కించగలేదని గత సంవత్సరం

-2లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 2, మార్చి 2024 | 8 పేజీలు

పులివెందుల్లో ఒక్కటైన..

చిరకాల ప్రత్యర్థులు

జగన్ సమక్షంలో సతీష్ వైసీపీ లోచేరిక

రాజకీయ ఆరంగేట్రం నుంచి వైయస్ కుటుంబ ప్రత్యర్థిగా సతీష్

నాన్న వైయస్,కొడుకు జగన్‌లపై పలుమార్లు పోటీ

కాల్పుల ఘటనలో జైలుకు.

ఇప్పుడు సతీష్ కు జగన్ స్నేహ హస్తం..

విశాలాంధ్ర బ్యూరో– కడప: రాజకీయాల్లో చిరకాల ప్రత్యర్థులు ఉండరు ,చిరకాల మిత్రులు ఉండరు అన్న సామెత చాలా చోట్ల నిజమౌతూ వస్తోంది .ఇప్పుడు కడప జిల్లాలో పులివెందుల లో చోటుచేసుకన్న పరిణామం ఇందుకు తాజా తార్కాణం గా చెప్పుకోవచ్చు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఆయన తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి లకు చిరకాల ప్రత్యర్థిగా వారిపై పోటీ చేస్తూ వచ్చిన శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ సతీష్ రెడ్డి జగన్ సమక్షంలో వైసీపీలో చేరడంతో చిరకాల ప్రత్యర్థును ఒక్కటి చేసింది.కడప జిల్లా రాష్ట్రంలో రాజకీయంగా ప్రత్యేకత సంతరించుకుంది. అందులో పులివెందుల నియోజకవర్గం రెండు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయంగా ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంది. ఆ నియోజకవర్గంలో నుండి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రిగా 2004 నుంచి 2009 వరకు దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి , ఆయన తనయుడు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిలను ముఖ్యమంత్రులుగా చేసిన ఈ నియోజకవర్గంలో వారి ప్రత్యర్థి అంటే కచ్చితంగా ఉమ్మడి రాష్ట్రాల్లో ఒక ప్రత్యేక స్థానం కలిగిన నేతగా చెప్పుకోవచ్చు. ఇరువురి పైన పోటీ చేస్తూ నవైఎస్ కుటుంబంతో ప్రత్యర్థిగా ఉంటూ వచ్చిన ఆ నేత , శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ సతీష్ రెడ్డి ఇప్పుడు వైసిపి గూటికి చేరడం జిల్లా రాజకీయల్లో ఆసక్తికరం పరిణామంగా మారింది.గత కొంతకాలంగా తెలుగుదేశం పార్టీకి దూరంగా స్తబ్దుగా ఉంటూ వచ్చిన ఆయనను ఆ పార్టీ కనీసం పలకరించడం కానీ,

-7లో

విద్యకు పేదరికం అడ్డుకాకూడదు

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ప్రభుత్వం: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పేదరికంతో విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని జగనన్న విద్యా దీవెన పథకాన్ని అమలు చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. శుక్రవారం కృష్ణా జిల్లా పామర్రు నుంచి జగనన్న విద్యా దీవెన పథకం కింద అక్టోబర్, డిసెంబర్ - 2023 త్రైమాసికానికి సంబంధించి పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, బటన్ నొక్కి తల్లులు, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరిగింది. రాయచోటి కలెక్టరేట్ విసి హాలు నుండి.. జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, సోషల్ వెల్ఫేర్ డిడి జాకీర్ హుస్సేన్, బీసీ సంక్షేమ శాఖ అధికారి సందప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా

-3లో

పులివెందుల గడ్డపై టీడీపీ గురి

సతీష్‌రెడ్డి వైసీపీలో చేరికపై హీటెక్కిన రాజకీయం

విజయంపై ఎవరి వ్యూహం వారిదే..

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల గడ్డపై టీడీపీ గురి పెట్టింది. శాసన మండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌రెడ్డి వైసీపీలో చేరిన తర్వాత రాజకీయం మరింత హీటెక్కింది. విజయంపై ఎవరి వ్యూహం వారిదేనన్న ప్రచారం నడుస్తోంది. సుమారు పాతిక సంవత్సరాల పాటు టీడీపీలో కొనసాగిన సతీష్‌రెడ్డి ఎట్టకేలకు ఫ్యాన్ కిందకు చేరడంతో నియోజకవర్గం లో ఒక్కసారిగా అనూహ్యమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ దఫా కూడా పాత కాపుల మధ్య పోటీ నెలకొనడంతో నువ్వా నేనా అన్న రీతిలో టగ్గాఫ్ వార్ నడుస్తోంది. రాబోవు ఎన్నికల్లో పులివెందుల అసెంబ్లీ నుంచి వైసీపీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి జగన్ పోటీ చేయనుండగా, టీడీపీ అభ్యర్థిగా బిటెక్ రవి బరిలో దింపేందుకు ఆ పార్టీ అధినేత చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆ మేరకు బిటెక్ రవి పేరును ఖరారు చేశారు. ఇంత వరకు కాంగ్రెస్, బిజెపిలు అభ్యర్థులను ప్రకటించలేదు. దీంతో అటు జగన్ ఇటు బిటెక్ రవిల మధ్య రసవత్తర పోటీ ఉంటుందని సామాజిక విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ ఎన్నికల్లో కృష్ణాజలాలు ప్రధానాంశంగా ఇరుపార్టీలు ప్రచారం చేయనున్నాయి. 2014 తర్వాత అప్పటి టీడీపీ ప్రభుత్వం హయాంలో అప్పటి శాసన మండలి మాజీ ఉపాధ్యక్షుడు కృష్ణాజలాల కోసం ప్రాజెక్టుల సందర్శన పేరిట సైకిల్ యాత్ర చేపట్టారు. పులివెందుల ప్రాంతానికి కృష్ణా జలాలు వచ్చేంత వరకు గడ్డం తీయబోనని సతీష్‌రెడ్డి శపథం కూడా చేశారు. ఎట్టకేలకు 2017లో పైడిపాలెం నుంచి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రావతికి నీటిని విడుదల చేయడంతో సతీష్‌రెడ్డి శపథం నెరవేరింది. ఈ మాట అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబే స్వయానా సతీష్‌రెడ్డి శపథాన్ని మెచ్చుకున్నారు. మరి ఇప్పుడు సతీష్‌రెడ్డి వైసీపీలో చేరడంతో కృష్ణా జలాలు సతీష్‌రెడ్డి శపథం వల్లనే వచ్చాయనే ప్రచారానికి వైసీపీ నాయకులు సిద్ధమవు తున్నట్లు ఆ పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. దీన్ని బట్టి చూస్తే అటు ఉమ్మడి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, సతీష్‌రెడ్డిలే కృష్ణాజలాలకు ఊతమిచ్చారనే విషయం ప్రచారం చేయనున్నట్లు స్పష్టమవుంతోంది. ఇదిలావుండగా దివంగతనేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పులివెందుల ప్రాంత రైతుల సంక్షేమం కోసం కృషి చేశారు. ఆయన ముఖ్యమంత్రి అయ్యాక జలయజ్ఞం కార్యక్రమంలో భాగంగా గండికోట ప్రాజెక్టు నిర్మాణం పనులు సుమారు 80 నుంచి 90శాతం పూర్తయ్యాయి. ఆయన హయాంలో పైడిపాలెం ప్రాజెక్టు కూడా పూర్తయింది. ఆ తర్వాత 2014లో అధికారం చేపట్టిన టీడీపీ హయాంలో గండికోట మిగులు ప్రాజెక్టు పనులు పూర్తయ్యాయి. 2016లో గండికోట నుంచి పైడిపాలెం, 2017లో పైడిపాలెం నుంచి చిత్రావతి (ఎత్తిపోతల పథకాల ద్వారా) చిత్రావతికి కృష్ణాజలాలు చేరాయి. టీడీపీ ప్రభుత్వ హయాంలో చిత్రావతిలో సుమారు 6టీంఎసీల నీటిని నిల్వ చేశారు. ఆ తర్వాత 2019లో అధికారం చేపట్టిన వైసీపీ అధినేత జగన్ హయాంలో చిత్రావతిలో పూర్తి సామర్థ్యంతో అంటే 10టీఎంసీల నీటిని నిల్వ చేశారు. దీన్ని బట్టి చూస్తే కృష్ణాజలాలు రప్పించడంలో వైసీపీకే కాస్త ప్లస్‌పాయింట్ వస్తుందని విశ్లేషకులు బావిస్తున్నారు. ఇదిలావుండగా పులివెందుల ప్రాంతానికి కృష్ణాజలాలను రప్పించిన ఘనత తమదే అంటూ టీడీపీ వర్గీయులు బహిరంగ ప్రకటన చేస్తున్నారు. అలాగే గోదావరి జలాలను కూడా రాయలసీమకు తెప్పిస్తానని రెండేళ్ల క్రితం పులివెందులల జరిగిన ఓ బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన చేశారు. గోదావరి జలాల అంశాన్ని టీడీపీ నాయకులు తెరపైకి తీసుకురానున్నారు. ఈ నేపథ్యంలో పులివెందుల ప్రాంత ఓటరు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో ఎన్నికల వరకు వేచిచూద్దాం.

వైసీపీ కార్యకర్త భరత్‌కు ఎమ్మెల్యే నివాళి

విశాలాంధ్ర-గాలివీడు: రోడ్డుప్రమాదంలో మృతి చెందిన వైస్సార్సీపీ అన్నమయ్య జిల్లా సోసియల్ మీడియా కో కన్వీనర్ మలసాని భరత్ కుమార్ రెడ్డి భౌతిక కాయనికి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శుక్రవారం మండలంలోని అరవీడు గ్రామం కసిరెడ్డిగారి పల్లెలో జరిగిన అంతిమయాత్రలో శాసన మండలి చైర్ పర్సన్ జకియా ఖానంతో కలసి పార్టీ సైనికునికి అశ్రునయనాల మధ్య తుది వీడుకోలు పలికారు. అంతిమయాత్రలో స్వయంగా ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి తన భుజాలపై భరత్ పాడె మోస్తూ భావోద్వే గానికి లోనయ్యారు. ఈఅంత్యక్రియల్లో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవ నాథ రెడ్డి, లక్కిరెడ్డిపల్లి ఎంపీపీ మద్దెరేవుల సుదర్శన్ రెడ్డి,గాలివీడు మండల కన్వీనర్ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి,ఎస్. ఖాదర్ మోహిద్దీన్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ఆవుల నాగభూషణ రెడ్డి,సోసియల్ మీడియా కార్యకర్తలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ నుండి 80 కుటుంబాలు టిడిపిలో చేరిక

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేలు మునిసిపాలిటీ పరిధిలోని మూడవ వార్డు, వల్లెల వారి పల్లె, రామాపురం గ్రామాలలో మొత్తం 80 కుటుంబాలు వైఎస్సార్ సీపీ పార్టీని వీడి బద్వేలు నియోజకవర్గ యువనేత రితేష్ రెడ్డి మునిసిపాలిటీ పట్టణ అధ్యక్షులు గుర్రంపాటి వెంగల్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా యువనేత రితేష్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ పార్టీ ని వీడి తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన ప్రతీ కార్యకర్తకి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది, ఏ నమ్మకం తో అయితే ప్రజలు తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు ముందుకు వస్తున్నారో రానున్న ఎన్నికల్లో విజయం సాధించి ప్రతీ కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందించి అండగా నిలుస్తామని మాట ఇచ్చారు, అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతీ గ్రామంలో ఉన్న సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

నూతన గృహప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-అట్లూరు : మండలంలోని ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన బోవిల్ల పెంచల్ రెడ్డి, నిర్మల బద్వేల్ పట్టణం ఎన్జీవో కాలనీలో నూతన గృహప్రవేశం సత్యనారాయణ వ్రతం జరిగింది. వైఎస్ఆర్సిపి నాయకుడు కువైట్ ఎన్నారై యువ నాయకుడు గజ్జల నర్సారెడ్డి ఆహ్వానం మేరకు ఎమ్మెల్సీ డిసీ గోవింద్ రెడ్డి గృహప్రవేశ వేడుకల్లో హాజరై గృహ యజమానిని, గజ్జల నర్సారెడ్డి కుటుంబ సభ్యులను దీవించారు. అనంతరం నూతన గృహంలో కలియతిరిగి గృహం చాలా అందంగా ఆహ్లాదకరంగా సుందరంగా నిర్మించుకున్నా రని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, పోతిరెడ్డి రెడ్డ య్య, మున్నెల్లిప్రభాకర్ రెడ్డి, పట్టెం రామసుబ్బారెడ్డి, బోవిల్ల సూరా రెడ్డి, కొడమల చిన్నపరెడ్డి, డీలర్ కృష్ణారెడ్డి, బోవిల్ల రాజారెడ్డి, గంగిరెడ్డి పాల్గొన్నారు.

...అన్నమయ్య ప్రాజెక్టు సందర్శన

(మొదటి పేజీ తరువాయి) వర్షాలు పడక నీటి ఎద్దడి తారాస్థాయికి చేరిందని వచ్చే ఎండాకాలం మరింత దుర్భిక్షంగా మారుతున్న సమయంలో ఈ ప్రాజెక్టు పునర్ నిర్మించడంలో పాలకుల నిర్లక్ష్యం పూర్తిస్థాయిలో కనిపిస్తున్నదని కాబట్టి ఈ యొక్క అన్నమయ్య ప్రాజెక్టు స్థితిగతుల పైన ఈనెల 7వ తేదీ సందర్శిస్తున్నట్లు ఈ ప్రాజెక్టు సందర్శనకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య వస్తున్నారని ఆయన తెలిపారు. విభజన హామీల సైతం పట్టించుకోకుండా ఉన్న కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి పార్టీతో రాష్ట్రం లో ఉన్నటువంటి వైసిపి, టిడిపి జనసేన పార్టీలో రాష్ట్ర అభివృద్ధి కంటే వాళ్ల కుర్చీల కోసం రాష్ట్ర ప్రజలను బలి చేస్తున్నారని వారు విమర్శించారు. కాబట్టే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలని వారు ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు టి రాధాకృష్ణ నియోజకవర్గ కార్యదర్శి ఎం శివరామకృష్ణదేవరా, ఎమ్మెస్ రాయుడు పట్టణ కార్యదర్శి ఈ సికిందర్ పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలను సత్వరమే తొలగించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జిల్లాలోని సీకే దిన్నె మండలం తాడిగొట్ల పంచాయతీ రోడ్డు కృష్ణా పురంలోగల ప్రభుత్వ లే అవుట్లలో రస్తాలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను సత్వరమే తొలగించాలని ఏపీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అందెల బాల ఓబయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు చింతకొమ్మదిన్నె తహసీల్దార్‌తో పాటు ఆర్డీఓ, జేసీ, ఇతర అధికారులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణాపురం వద్దగల సర్వే నెంబరు 267/2, 268/4, 269/1, 2లలో ప్రభుత్వ నిబంధనల మేరకు లే అవుట్లు వేయడం జరిగిందన్నారు. ఈ లేవుట్‌లోని ప్లాట్ల తర్వాత 3, 4 పాట్ల మధ్యలో రహదారి ఉందన్నారు. అయితే ఈ రహదారిని మూసివేసి సాక్షాత్తు వీఆర్వో సహకారంతో అక్రమంగా కట్టడాలను నిర్మించడం జరిగిందన్నారు. గతంలో సీకే దిన్నె ఎస్ఐగా పనిచేసిన రాజ రాజేశ్వరికి ఈ విషయంగా ఫిర్యాదు చేయగా, అప్పట్లో కట్టడాలను నిలిపి వేయడం జరిగిందన్నా రు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో కొంతమంది అధికార పార్టీ నాయకుల సహాయక సహకారాలతో వీఆర్వో తోడ్పాటుతో నిర్మాణ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయన్నారు. ఈ కట్టడాలతో రహదారి అనేది లేకుండా పోతుందన్నారు. ఈ సమస్యకు శాశ్విత పరిష్కారం లభించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వారు వివరించారు. ఈ కార్యక్రమలో పలు సంఘాల ప్రతినిధులు, దళిత నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రాహుల్, కార్యదర్శి రాజా, ఎమ్మార్పీ జిల్లా అధ్యక్షుడు ఎదురూరు బాబు, కొట్టం సుబ్బారావు, సుబ్బరాయుడు, వెంకటసుబ్బయ్య, పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల ఉచ్చులో యువత పడొద్దు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ పార్టీల ఉచ్చులో పడకుండా మేల్కొవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నగరానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ప్రముఖ ఫిజియోథెరఫీ వైద్యులు డాక్టర్ జిలాని బాష తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా కడప నగరం లోని తన ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలు రాను న్న తరుణంలో రాష్ట్రంలో రాజకీయ వేడి రోజురోజు కు పెరుగుతోందన్నారు. ప్రముఖ రాజకీయ పార్టీలు రాష్ట్రాభివృద్ధిని ప్రక్కన పెట్టి తమతమ సిద్దాంతాల కోసం పనిచేస్తున్నాయ న్నారు. వ్యక్తిగత దూషణలు, కక్షసాధింపులు, డబ్బు వెదజల్లే పథకాలతోఓట్లు అడగడం శోచనీయ మన్నారు. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు కావస్తున్నా నేటికీ పూర్తిస్థాయిలో విభజన హామిలు అమలు కాకపోవడం అత్యంత బాధాకరమైన విషయమన్నా రు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రం పట్ల తీవ్ర వివక్ష ప్రదర్శిస్తుంటే, ప్రాంతీయ పార్టీలు కట్టుబాని సలుగా వ్యవహారించడం దారుణమన్నారు. ఇటువం టి నాయకుల ద్వారా సుపరి పాలన సాధ్యమా? అనేది ప్రతి ఒక్కరూ అంతర్మథనం చేసుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, వెనుకబడిన జిల్లాలకు బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ లేదు, విశాఖ రైల్వేజోన్, కడప ఉక్కు పరిశ్రమ, విజయవాడ మెట్రో, పోలవరం ప్రాజెక్టు, రాజధాని నిర్మాణం, తుంగభద్ర బోర్డు, ట్రైబల్ యూనివర్సిటీ, విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ క్యారిడార్‌తోపాటు విభజన హామిలు అమలు చేయకపోయినా అడిగే నాధుడే లేడన్నారు. పదేళ్లుగా ప్రాంతీయ పార్టీలు ఏమి సాధించకపోగా ఎన్నికలు వస్తున్న తరుణంలో ప్రజాస్వామ్యాన్ని అప హాస్యం చేస్తున్న రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందా? లేదా? అని ప్రశ్నించారు. ఇటువంటి తరుణంలో ఆయా పాలకుల పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందని ఆయన వివరించారు. ఇటువంటి తరుణంలో ఒక కార్యచరణ ప్రణాళికతో కడప గడపగడపకు వస్తానని, ప్రజల ఆశీస్సులు, ఆశీర్వాదాలు తనకు లభిస్తానని ఆశాభావం వ్యక్తం చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వల్లి, ఇబ్రహీం, మహబూబ్ ఖాన్, సందీప్, శీను, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

5వ వార్డులో గడపగడపన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధి కడప రోడ్డు 5వ వార్డులో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం పేరిట పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి గడప వద్దకు వెళ్లి సంక్షేమ పథకాల అమలును అడిగి తెలుసుకున్నారు. జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయడం ద్వారా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎమ్మెల్యేగా తనను మరోమారు గెలిపించాలని కోరారు. ప్రతి ఇంటిలో మంచి జరిగిందని భావిస్తే తమను ఆశీర్వదించాలని వినతి చేశారు. వైసీపీకి మరోమారు అవకాశం ఇస్తే మరింత మెరుగ్గా సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఆయా వీధులలో ఎమ్మెల్యేకు పార్టీ శ్రేణులు సాదరస్వాగతం పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర సుండుపల్లి : ఈనెల మూడవ తేదీన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహనా ర్యాలీ నిర్వహించినట్లు రాయవరం ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాయవరం ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో కుడుములవాండ్లపల్లి లో పల్స్ పోలియోపై ర్యాలీ డాక్టర్ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ 3వ తేదీన అన్ని గ్రామాలలో పుట్టిన బిడ్డనుండి 5 సంవత్సరం పిల్లలకు పోలియో చుక్కలు బూత్ లో వేస్తారని ఆరోజు చుక్కలు పుట్టిన బిడ్డనుండి ఐదు సంవత్సరాలు లోపల పిల్లలందరూ పోలియో చుక్కలు వేసుకోవాలని తెలియజేశారు. .0-5సంవత్సరాల పిల్లలు రాయవరం పరిధిలో 167 8 మంది పిల్లలు ఉన్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వో వీరనారాయణ, సూపర్వైజర్ ఎల్లమ్మ, శ్రీనివాసులు హెల్త్ అసిస్టెంట్ గంగాధర్ ఏఎన్ఎంలో ఆరోగ్య కార్యకర్తలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఉపాధిహామీ మేట్లకు శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-వీరబల్లి : మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాది హామి నందు గల ఆ గ్రామ పంచాయతి లోని మేట్స్ కు ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది. ఇందులో భాగంగా మేట్స్ యొక్క విధులు, మేట్స్ యొక్క భాధ్యతలు గురించి తెలియజేయటం జరిగినది. సంబంధించిన మేట్స్ కు ఎన్ఎంఎంఎస్ అప్లికేషన్ గురించి తెలియజేయటం జరిగినది. ఈ కార్యక్రమమునకు అదనపు పథక సంచాలకులు శ్రీ రెడ్డెయ్యి నాయుడు , మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కె. రామచంద్రరెడ్డి , అదనపు కార్యక్రమ అధికారి శ్రీ నాగరాజు గారు మరియు ఇంజనీరింగ్ కన్సల్టెంట్ ఆంజనేయులు మరియు అందురు సాంకేతిక సహాయకులు, అన్ని గ్రామ పంచాయతి ల క్షేత్ర సహాయకులు హజరయ్యారు.

చెన్నయ్యను పరామర్శించిన జయమ్మ

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రంలోని జనార్దన్ రెడ్డి నగర్ లో నివాసం ఉంటున్న ఏపీయూడబ్ల్యూజే మండల నాయకులు ప్రముఖ పాత్రికేయులు పల్లం చందు తండ్రి పల్లం చెన్నయ్యను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు,మాజీ జడ్పిటిసి యర్రపురెడ్డి జయమ్మ శుక్రవారం పరామర్శించారు. గత 15 రోజుల క్రితం, ప్రమాదవశాత్తు కింద పడి కాలు,చెయ్యి,కి గాయమవడంతో తిరుపతి ఆసుపత్రిలో చస్త్ర చికిత్స అనంతరం వారి కుటుంబ సభ్యులను వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తొందర్లో కోలుకొని మీరు మళ్ళీ యధావిధిగా తిరుగుతారని అధైర్య పడవద్దు అని చెన్నయ్య కు భరోసానిచ్చారు. వీరివెంట భగీరథ రెడ్డి,చందు పల్లం సుకేసిని,తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలి

విశాలాంధ్ర - వీరబల్లి : వీరబల్లి మండల వాసి జాతీయ ఓబీసీ మోర్చా సభ్యులు రాజేష్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లొ రమేష్ నాయుడు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అవినీతి అక్రమాలు పెరిగిపోయాయి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలగురించి పట్టించుకున్న పాపాన పోలేదు రాష్ట్రములో ఒక్కపరిశ్రమ ఏర్పాటు చేయలేదు నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు లేక బయట రాష్ట్రాలకు బయటి దేశాలకు పోతున్నారు అభివృద్ధి శూన్యం పక్కరాష్ట్రలలో పెట్రోల్ డిజల్ రేట్లు తక్కువ మనరాష్ట్రంలో ఎక్కువ నిత్యావసర వస్తువులు రేట్లు సామాన్యునికి అందనంత ఎత్తులో ఉన్నాయి కనుక వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదింపాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లొ ఎంపీటీసీ శ్రీనివాసులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గండ్లూరు లక్ష్మీదేవికి సాయినాథ్‌శర్మ నివాళి

విశాలాంధ్ర -కమలాపురం : కడప నగరం అక్కాయపల్లె నగర్ కు చెందిన ఓ పత్రిక బ్యూరో రిపోర్టర్ గండ్లూరు శ్రీనివాసులు సతీమణి శ్రీమతి గండ్లూరు లక్ష్మీదేవి (47) చెన్నై లోని ఆసుపత్రిలో గురువారం సాయంత్రం అనారోగ్యం తో మృతి చెందారు. విష యం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి పట్ల సాయినాథ్ శర్మ వారి స్వగృహం లో లక్ష్మీదేవి మృత దేహం పై పూల మాల వేసి నివాళులు అర్పించి తీవ్ర సంతాపం వ్యక్తపరిచారు. లక్ష్మీదేవి భర్త ఓ పత్రికబ్యూరో రిపోర్టర్ గండ్లూరు శ్రీనివాసులను వారి కుటుంబ సభ్యులను సాయినాథ్ శర్మ పరామర్శించి, ఓదార్చి ధైర్యం చెప్పారు. లక్ష్మీదేవి చిన్న వయస్సు లో మృతి చెందడం అత్యంత బాధాకరం, దురదృష్టకరం అని సాయినాథ్ శర్మ ఆవేదన వ్యక్త పరిచారు.

సచివాలయం వాలంటీర్లకు ఘన సన్మానం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండల పరిధి లోని తిప్పిరెడ్డి పల్లె పంచాయతీ వాలంటీర్ ల వారి సేవలు గుర్తించి వాలంటీర్ లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డు లతో నగదు బహుమానం ప్రశంస పత్రాలతో సన్మానం చేసిన ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, ఈ కార్యక్రమం లో నాగిరెడ్డి సర్పంచ్ బండి నాగేంద్ర ఎంపీడీఓ రఘు, ప్రసాద్, గౌస్ లాజం, ఇర్ఫాద్, శేషు, నరసింహా, చిన్న వీర భద్రుడు, గోపాల్, మల్లి, శేఖర్, క్రిష్ణ, వెంకటేష్, మరియు వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యేని నాగిరెడ్డి ని సన్మానం చేసిన సర్పంచ్ బండి నాగేంద్రబాబు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయండి

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : ఆదివారం జరగబోవు పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ సుమలత పేర్కొన్నా రు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లి లోని మూడు రోజుల కూడలిలో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.0 నుంచి ఐదు సంవత్సరాలు గల పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు .నిండు ప్రాణానికి రెండు చుక్కల ఆధారమన్నారు. ప్రతి ఒక్కరు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలోని పిల్లలకు బడి బయట బస్సులో ప్రయాణం చేసే పిల్లలకు కూడా పోలియో చుక్కలు వేయించాలన్నారు .ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వో దేవదానం సూపర్వైజర్ సురేంద్రనాథ్ రెడ్డి మనీ ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

..పేదరికం అడ్డు కాకూడదు

(మొదటి పేజీ తరువాయి) జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... దేశ చరిత్రలోనే తొలిసారిగా పూర్తి స్థాయి ఫీజు రీయింబర్సుమెంటు పథకాన్ని ప్రభుత్వం అమలు చేయడం విద్యార్థుల అదృష్టమని ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ప్రభుత్వం విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం ప్రతి ఒక్కరూ ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. జగనన్న విద్యాదీవెన పథకం ద్వారా ఐటీఐ, డిప్లమా, డిగ్రీ, ఆపై స్థాయి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థికి ఈ పథకం ఒక వరం లాంటిదని ప్రభుత్వం అందిస్తున్న విద్య దీవెన సాయం సద్వినియోగం చేసుకొని మీరు ఎంచుకున్న లక్ష్యం పైపు అడుగులేయాలన్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేయడం జరిగిందని ఇంత మంచి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం జగనన్న విద్యా దీవెన పథకం కింద అక్టోబర్, డిసెంబర్ – 2023 త్రైమాసికానికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా అర్హులయిన 31,478 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.24.80,81,198 రూపాయల మెగా చెక్కును విద్యార్థులు వారి తల్లులకు జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీస్ శాఖ, విద్యాశాఖ అధికారులు, జిల్లాలోని పలు డిగ్రీ, ఇంజినీరింగ్ ఇతర ప్రొఫెషనల్ కోర్సుల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మా పట్టా భూమిలో దారి కావాలి అనడం చాలా దారుణం

బాధితుడు ధారా ఓబులేసు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మా పట్టా భూమిలో దారి కావాలనడం చాలా దారుణమని ధారా ఓబులేసు అన్నారు. శుక్రవారం ఈ సందర్భం గా ఆయన మీడియా తో మాట్లాడుతూ వైఎస్ఆర్ జిల్లా, విరపునాయునిపల్లి మండలం, లింగాల గ్రామం లో భూమి సర్వే నెంబర్ 235 లో దారి కావాలని మద్దిరాల పెద్ద ఎరికలన్న, మద్దిరాల చిన్న ఎరికలన్న లు దౌర్జన్యంగా అక్కడ భూమిని తయారు చేయకుండా నానా ఇబ్బందులు పెడుతున్నారు. ఆ భూమి పక్కన పెద్దమ్మ తల్లి, గంగమ్మ తల్లి రెండు దేవలాలు నిర్మించడం జరిగినది. ఆ దేవాలయాలను టీటీడీ అనుమతితో అభివృద్ధి చేయాలని అనుకుంటు న్నామూ. అలాగే ఆ భూమిలో బోరు కూడా వేయడం, ఆ బోరు దేవాలయానికి మా గ్రామ ప్రజల అవసరా న్ని కొరకు అందరికీ అనుకూలంగా ఉంటుందని వేశామన్నారు. ఆ బోరుకు కరెంటు వేయకుండా అడ్డుపడుతున్నారన్నారు. ఆ గ్రామానికి నీరు ఇచ్చేందుకు నేను ఒప్పుకున్నాను. అయినా కానీ వారిద్దరూ మా భూమిలో దౌర్జన్యంగా దారి కావాలని అలాగే అక్కడ బోరు లో మోటర్ బిగించనీయ కుండా దౌర్జన్యం చేస్తున్నారన్నారు. పై విషయంపై జిల్లా కలెక్టర్కు, జాయింట్ కలెక్టర్కు, మండలం తాసిల్దార్ కు పలుమార్లు విన్నవించు కోవడం జరిగినది. అయినా కానీ వారికి సర్పంచ్ కొడుకు అయిన గజ్జల చంద్రమోహన్ రెడ్డి అండగా ఉండడంతో వారి ఆగడాలు హద్దు లేకుండా పోయి నాయి అన్నారు. మా భూమిలో వారిద్దరికే దారి కావాలనడం చాలా దారుణమన్నారు. ఆ దారి మిగిలిన చుట్టుపక్కల గ్రామాల వారికి ఎవరు దారి కావాలని అనడం లేదు కావున అధికారులు స్పందించి విచారించి మాకు న్యాయం చేయాలని కోరారు.

అభివృద్ధి సంక్షేమం సమానంగా అందిస్తున్నాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రజలకు అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా ప్రజలకు అందిస్తున్నామని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో ప్రచారం నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు పత్రికల వారితో మాట్లాడుతూ 14వ వార్డులోని ప్రజలకు రూ.35కోట్ల రూపాయల సంక్షేమాన్ని అందించడం జరిగిందన్నారు. అలాగే రూ.2కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. 14వ వార్డులో ముస్లింలు, క్రైస్తవులు ఎక్కువగా ఉన్నారని ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరడం జరిగిందన్నారు. అలాగే శాశ్విత త్రాగునీటిని సరఫరా చేయడమే కాకుండా నాడు నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి చేశామని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పాలనలో ఏ మాత్రం అభివృద్ధి జరగలేదని శూన్యం అని, ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని తిరిగి తమ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చేందుకు సుముఖంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జీలానిబాష, మార్కెట్ ఖాసిం, రాయల్ టైర్స్ బాష, నన్నే సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు వివరాలు వెల్లడించాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : రబీలో సాగు చేసిన పంటలకు ఈ క్రాప్ నమోదు వివరాలను గ్రామసభలు ఏర్పాటు చేసి రైతుల సమక్షంలో వెల్లడించాలని లక్కిరెడ్డిపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు జయరాం పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. లక్కిరెడ్డిపల్లి డివిజన్ పరిధిలోని రామాపురం లక్కిరెడ్డిపల్లి, గాలివీడు వీరబల్లి మండలాల్లో 9423 ఎకరాలకు ఈక్రాప్ బుకింగ్ చేయించాలని ఈనెల 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు గ్రామసభలు ఏర్పాటు చేసి రైతులకు వివరాలు తెలియచేసి ఆర్బికే కేంద్రాలలో నమోదు జాబితాను అతికించాలన్నారు. ఈ పంట నమోదులో ఏవైనా అభ్యంతరాలు ఉంటే రైతులు మళ్లీ దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు పూర్తి చేసిన దరఖాస్తులు ఆయా గ్రామ రైతు భరోసా కేంద్రాలలోని వ్యవసాయ సహాయకునికి అప్పగించాలన్నారు .పొరపాటున ఈ క్రాఫ్ బుకింగ్ పేర్లు లిస్టులో లేకపోతే దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పుత్తా

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధి లోని పాచికల పాడు. గోపాలపురం రెండు గ్రామాలలో బాబు షూరిటీ భవిష్య త్తు గ్యారెంటీ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని తెలుగు దేశం పార్టీ శ్రేణులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి హాజరయ్యా రు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గడప గడపకు తిరుగుతూ తెలుగుదేశం పార్టీ విడుదల చేసినటువంటి మినీ మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ గ్యారంటీలను కరపత్రాల ద్వారా ఇంటింటికి వెళ్లి పథకాల గురించి వివరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం వ్యా ప్తంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారం లో రాగానే మహాశక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి దీపం పథకం క్రింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆడబిడ్డ నిది కింద 18 సంవత్సరాల నిండినవా ప్రతి స్త్రీకి 1500 చొప్పున ప్రతినెల అకౌంట్ లో జమచేయడం,ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంద రికీ రూ. 15 వేల తల్లికి వందనం కింద జమచేయ డం, అన్నదాత పథకం క్రింద రైతులకు సంవత్సరానికి రూ.20 వేల రైతుల ఖాతాల కు జమచేయడం జరుగు తుంది అని పథకాలు వివరిం చారు.. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు రాఘవ రెడ్డి. నగర అధ్యక్షుడు దివాకర్ రెడ్డి జిల్లా మైనార్టీ నాయకుడు ఖాదర్ బాషా యువ నాయ కుడు పుత్తా సాయి ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి,చాపా డు ప్రభాకర్ రెడ్డి కాపు నియోజక వర్గం ప్రచార నాయకుడు దాది రామయ్య తెలుగు యువత అధ్యక్షుడు. పుత్తా ఎల్లారెడ్డి కంకర సుబ్బారెడ్డి నబి రెడ్డి కరీం బీసీ యాదవ్ ఎస్సీ ఉపాధ్యక్షుడు మేరియన్ ప్రసాద్ ఫక్రుద్దీన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ నీటి పారుదల సంస్థ:: కడప విభాగము

షార్ట్ టెండర్ ప్రకటన

టెండరు నోటీసు నెం. 17/ఇఇ/ఆర్‌జిసి/కెడిపి/2023-24 తేది:01.03.2024

వైఎస్ఆర్ జిల్లా యందు 25.88 లక్షల అంచనా విలువ గల వివిధ గ్రాంట్స్ క్రింద మంజూరు అయిన 01 పనుల కొరకు సీలు వేసిన టెండర్లు కోరబడుతున్నవి. టెండర్ షెడ్యూలు దరఖాస్తు చివరి తేది 04.03.2024 టెండర్ స్వీకరణకు చివరితేది 06.03.2024 మ॥3.30 గంటల వరకు.

మిగతా వివరములకు కార్యాలయ పనివేళ యందు సంప్రదించవలసినదిగా కోరడమైనది. సం/- కార్యనిర్వాహక ఇంజనీర్

సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం:ఎంపీపీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని గ్రామాల వారీగా ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఆ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని మండల లాధ్యక్షులు వీరనారాయణ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో అక్కడ మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడుతూ మండలంలో ఉన్న గ్రామాల వారీగా సమస్యలు పరిష్కరించి ఆ శాఖ అధికారుల ద్వారా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలుగా జగనన్న లే అవుట్‌లో గృహాలకు రిజిస్ట్రేషన్ వేగవంతం చేస్తున్నారని, కొంత సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. మహిళలకు సున్నా వడ్డీ ద్వారా డ్వాక్రా సంఘాలకు రుణాలు ఇవ్వడం జరుగుతుందని, మహిళలు అభివృద్ధి చెందాలన్న ప్రభుత్వ లక్ష్యంతోనే పొదుపు సంఘం మహిళలకు శుభవార్త అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఆధునిక టెక్నాలజీతో శాంతి భద్రతలు అమలు చేస్తాం: సిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సమాజం లో ఆధునిక టెక్నాలజీతో శాంతి భద్రతలను అమలు చేస్తామని రూరల్ నూతన సిఐ పి.సురేంద్ర నాథ్ రెడ్డి పేర్కొన్నారు. తిరుపతిలో విధులు నిర్వహిస్తూ బదిలీ పై వచ్చి శుక్రవారం రైల్వేకోడూరు రూరల్ సిఐగా పూర్తి భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు అదేశాల మేరకు రాజంపేట డిఎస్పీ వివిఎన్ కె చైతన్య అద్వర్యంలో నేరాలకు అడ్డుకట్ట వేసి శాంతి భద్రతలను కాపాడుతా మన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులకు రహస్య సమాచారం అందించి సహకరించాలని కోరారు.కానిస్టేబుల్ స్థాయి నుంచి ప్రతి ఒక్కరు సకాలంలో స్పందించడం సమిష్టిగా పనిచేయడం ద్వారా ప్రజలకు సత్వర న్యాయం అందిస్తామన్నారు. సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పర్యటించడం ద్వారా స్థానిక పరిస్థితులపై అవగాహన చేసుకుని తరువాత కార్యాచరణ సిద్ధం చేస్తామన్నారు. చట్టం దృష్టిలో అందరూ సమానమే తప్పు చేస్తే ఎంతటివా రైనా చర్యలు తప్పవన్నారు. అందరికీ అందు బాటులో ఉంటూ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఇక్కడ పనిచేస్తున్న రూరల్ సిఐ టి.మధుసూధన్ రెడ్డి బదిలీ పై అన్నమయ్య జిల్లా స్పెషల్ బ్రాంచికి వెళ్లారు.

ప్రతి ఒక్కరూ సమాజ హితవుకు కృషి చేయాలి: ఛైర్మన్

విశాలాంధ్ర–పులివెందుల: ప్రతి ఒక్కరూ సమాజ హితవు కోసం కృషి చేయాలని మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వరప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యం లో 50 మంది వాలంటీర్లుతో కలిపి 4 వ వార్డ్ నందు ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యాంపును శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ నగర్ అహోబిలాపురం నందు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో స్పెషల్ క్యాంపు సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు సామాజిక సేవలు కూడా అలవర్చుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసర ప్రాంతాల పరిశుభ్రత పాటించాలన్నారు. దీని వల్ల ప్రతి విద్యార్థి విలువలతో పాటు సత్ప్రవర్తన, దేశభక్తిని అలవాటు చేసుకుంటారని తెలిఆరు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు కమిటీ ఛైర్మన్ గోటూరు చిన్నప్ప, సివిల్ సప్లైస్ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ హఫీజ్, పార్నపల్లి కిషోర్‌లు పరిసరాల పరిశుభ్రత ప్రభావం ప్రాముఖ్యతను తెలియజేశారు ప్లాస్టిక్ నిర్మూలించాలని ప్రజలలో అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమం లో డాక్టర్ కె.విజయలక్ష్మి పిసి .బాలనారాయణ పిఆర్ఓ.,శ్రీయుత, శ్రీనివాస్ రెడ్డి ఎన్ .శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బెంగాల్ ప్రభుత్వం మొండి వైఖరిపై బిజెపి నిరసన



విశాలాంధ్ర – సుండుపల్లి : బెంగాల్ లో సందేశ్ ఖలి లో ఆదివాసి పైనా త్రుణముల్ కాంగ్రెస్ నాయకుడు షాజహాన్ మరియు అతని అనుచరులు అత్యాచారం చేస్తున్న వారిని మమతా టిఎంసి ప్రభుత్వం చూసిచూడనట్లు వదిలి వేస్తున్న బెంగాల్ ప్రభుత్వంపై బిజెపి నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద బెంగాల్ ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెంగాల్ ప్రభుత్వం త్రు ణముల్ కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని వారు ఆందోళన చేపట్టారు. రాజంపేట అసెంబ్లీ బిజెపి కన్వీనర్ రామ జగదీష్, మండల అధ్యక్షులు నాగరాజ, ఉపాధ్యక్షులు రెడ్డయ్య అచారి, ఎస్టి మోర్చా అధ్యక్షుడు క్రిష్ణా నాయక్, సీనియర్ నాయకులు గురవరాజు పాల్గొన్నారు.

వేలూరుపాడులో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర–కడప వైవీయూ : పెండ్లిమర్రి మండలంలోని వేలూరు పాడు గ్రామంలో జాతీయ సేవ పథకము యూనిట్ -7 ఆధ్వర్యంలో వారం రోజుల ప్రత్యేక శిబిరాన్ని యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ ఎస్ రఘునాథ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాల్య దశ నుంచి ఇతరులకు సేవ చేసే అలవాటును పెంచుకోవాలన్నారు. 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకూ ఎన్ఎస్ఎస్ యూనిట్–7 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె. లలిత ఆధ్వర్యంలో నిర్వహించే శిబిరంలో గ్రామీణులను చైతన్యం చేసే ఉపన్యాసాలు, పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలు ఉం టాయన్నారు. ఎంఈఓ సుజాత మాట్లాడుతూ వేలూరుపా డు గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం స్వాగతనీయమన్నారు. వై వి యు గణిత శాస్త్ర శాఖ ఆచా ర్యులు విద్యార్థులకు ప్రేరణ నింపే ప్రసంగాన్ని చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జీ.వి. రెడ్డి, చంద్రిక, సైకాలజీ అధ్యాపకులు డాక్టర్ పి రవీంద్ర, డాక్టర్ అశ్వర్థ రెడ్డి, స్కాలర్లు కాలేష్, ధీరజ్,వాలంటీర్లు పాల్గొన్నారు.

నూతన కాంప్లెక్స్ లీజుపై సీఈవో బహిర్గతం చేయాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : జిల్లా పరిషత్ కార్యాల యం ఆవర ణలో నూతనంగా నిర్మిస్తున్న కాంప్లె క్స్ ఓ ప్రైవేట్ జూనియర్ కళాశా లకు(బీరం సుబ్బారెడ్డి) లీజ్ సంబంధించి సీఈవో బహిర్గతం చేయాలని ఏఐటీయుసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి.బాదుల్లా విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక హోచిమిన్ భవన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాదుల్లా మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న కాంప్లెక్స్ కు కళాశాల బ్యానర్ తగిలించే తొలగించడం వెనుక ఏ మతలబు దాగి ఉందో బహిర్గతం చేయాలన్నారు. సదరు జూనియర్ కళాశాల కోటిరెడ్డి సర్కిల్ పక్కనే ఓ అద్దె భవనం తీసుకొని ప్రచారం నిర్వహించు కుం టూ వస్తున్నదని తెలిపారు. జిల్లా పరిషత్ పాలక మం డలి ఆమోదం పొందినదా లేకపోతే బహిరంగ లీజు ప్రకటన ద్వారా కాంప్లెక్స్ ఎంత డబ్బులకు, ఎప్పుడు నుంచి కళాశాల నడుస్తుందో చెప్పాలన్నారు. కాంప్లెక్స్ లీజ్ వెనకాల లక్షల రూపాయలు అధికార పార్టీ నాయకులకు ముట్టినదని జిల్లా పరిషత్ కార్యాలయంలోని అధికారులు చెవులు కోరుకుంటున్నారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు పి.సుబ్బరాయుడు, జిల్లా కార్యదర్శి లింగన్న లు పాల్గొన్నారు.

ఐబి సిలబస్ అమలుపై అధ్యయనం

– సంబేపల్లి హైస్కూల్‌కు ఐబి కరిక్యులం అంతర్జాతీయ ప్రతినిధులు,

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో పోటీపడేం దుకు వీలుగా రాష్ట్రవ్యాప్తంగా 2025–2026 లో ఒకటవ తరగతి నుంచి ఐబి సిలబస్ అమలు పై అంతర్జాతీయ ప్రతినిధు లు అధ్యయ నం చేశారు. సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శు క్రవారం ఇంటర్నేషనల్ బాకలారియట్ (ఐబి) కరిక్యులం రూపకల్పన సభ్యులు సందర్శించారు. అమెరికాకు చెందిన వెండిగిన్(సీనియర్ మేనేజర్), ఇంగ్లాండ్ కు చెందిన ఎరిక్ బాబర్(పర్సనల్ డెవలప్మెంట్ ప్రత్యేక అధికారి) లు బోధనా నదుపాయాలను పరిశీలించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు పాఠశాలను క్షుణంగా పరిశీలించారు. నాడు-నేడు ద్వారా సమకూరిన తరగతి గదులు, త్రాగు నీరు, విద్యుత్ సదుపాయం, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతుల గురించి ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అమలవుతున్న విద్యా విధానం, విద్యార్థుల అభ్యసన విధానంలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ ఏ విధంగా దోహదపడు తున్నాయనేది పరిశీలించారు. ఇంగ్లీష్ టీచర్ విజయ భాస్కర్ బోధనా విధానాన్ని, గణిత ఉపాధ్యాయుడు విజయ సారధి రెడ్డి బోధనా విధానాన్ని విద్యార్థులతో పాటు కూర్చుని పరిశీలించారు. ట్యాబ్ లుఎలా ఉపయోగిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.బైజుస్ ట్యాబ్స్ , ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ , జగనన్న విద్యా కానుక, అమ్మఒడి, జగనన్న గోరుముద్ద పై అడిగి తెలుసుకున్నారు. ఎస్సీఈఆర్టీ అధ్యాపకులు గిరిబాబు యాదవ్ మాట్లాడుతూ 2025–2026 లో ఒకటో తరగతి నుంచి ఐబి సిలబస్ అమల్లోకి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశే ప్రభుత్వ లక్ష్యం : ఎంపీటీసీ

విశాలాంధ్ర-రాజంపేట : ఆరోగ్య ఆంధ్ర ప్రదేశే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఊటుకూరు-2 ఎంపీటీసీ నాగ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఊటుకూరు గ్రామ సచివాలయం నందు పంచాయితీ కార్యదర్శి వెంకట శ్రీకాంత్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగా చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని రిబ్బన్ కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్న సత్సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వాలంటీర్లు, ఆశా కార్యకర్తల ద్వారా ఇంటింటి సర్వే నిర్వహించి అనారోగ్య సమస్యలను గుర్తించి ప్రతి సచివాల యం పరిధిలోను ప్రత్యేక వైద్య బృందంచే ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేయడం సురక్ష కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు ఈ దేశంలోనే ఎక్కడా లేవని, ఆంధ్ర ప్రదేశ్ ను మిగిలిన రాష్ట్రాలు ఆద ర్శంగా తీసుకుంటున్నా యని, ఈ ఘనత జగన్మో హన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. జగన్మో హన్ రెడ్డి అవలంబిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఆదర్శనీయ మని కొనియాడా రు. నిరంతరం ప్రజల కోసం పరితపించే ఇలాంటి నాయకుడిని మరొకసారి ముఖ్యమం త్రిగా ఎన్నుకుంటే రాష్ట్రం అభివృద్ధి బాటలో పరుగులు పెడుతుందని, రానున్న ఎన్నికలలో వైసీపీని అఖండ మెజారిటీతో గెలిపించి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలియ జేశారు. అనంతరం ప్రజలకు ఆరోగ్య సురక్ష కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఊటుకూరు సర్పంచ్ ఈశ్వర య్య, వైసీపీ నాయకులు కంబాయి గారి నరసింహ, సచివాలయ సిబ్బంది మణికంఠ, రాణి, వెంకటయ్య, అచ్యుత్ సాయి, వైద్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే



విశాలాంధ్ర -మైలవరం: రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని జమ్మలమడుగు ఎమ్మెల్యే డా. సుధీర్ రెడ్డి తెలిపారు. శు క్రవారం సాయంత్రం మండలంలోని రామచంద్రయపల్లె మరియు మద్దిరెడ్డి పల్లె గ్రామాలలో గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం లో పాల్గొన్నారు. ఇంటిఇంటికి వెళ్ళి ప్రజా సమస్యలను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ నవరత్నాలు పథకం ద్వారా రాష్ట్రములోని పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన వారి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా సచివాల యం వ్యవస్థ ద్వారా ప్రజలకు అందుబాటులో నే ప్రభుత్వ సేవలను అందిస్తున్న ఘనత సీఎం కే చెందుతుం దని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సంబందించిన అధికారుల ను ఆదేశించా రు. ఈ కార్యక్రమం లో చిన్నకొమెర్ల సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మహేశ్వర రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి, రామాంజనేయ యాదవ్, గొల్లపల్లి హుస్సేన్ రెడ్డి మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగ స్ఫూర్తితో పోరాడాలి : ఎమ్మార్పీఎస్

విశాలాంధ్ర-రాజంపేట : ఎస్సీ వర్గీకరణ సాధన కోసం అలుపెరగని పోరాటం చేసి అమరులైన వారి స్ఫూర్తితో మాదిగలంతా ఐక్యమై వర్గీకరణ కోసం పోరాటాలు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి వెలగచర్ల శివయ్య, ఎం ఎస్ పి అన్నమ య్య జిల్లా అధ్యక్షులు మందా శివయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఎన్టీఆర్ కూడలి వద్ద గల అంబేద్కర్ భవన్ లో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చేమూరి వెంకటేష్ ఆధ్వర్యంలో మాదిగ అమర వీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి అమరవీరులను స్మరించుకుంటూ నివాళి అర్పించారు. వెలగచర్ల శివయ్య, మందా శివయ్య, చేమూరి వెంకటేష్ లు మాట్లాడుతూ విద్య, ఉద్యోగాలలో నూ, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల లోనూ మాదిగలు అత్యంత వెనుకపడ్డారని అన్నారు. అన్ని విధాలా అణచివేతకు గురైన మాదిగ సామాజిక వర్గాన్ని ఆదుకు నేందుకు మాది గల ముద్దు బిడ్డ, ఆశా జ్యోతి మందకృష్ణ దండోరా తో ఉద్యమ స్ఫూర్తి నింపారని, ఆయన అడుగుజాడల్లో దండోరా ఉద్యమం లో జాతి అభివృద్ధి కోసం శ్రమించి అసువులు బాసిన అమర వీరుల త్యాగం వృధా కానివ్వమని తెలిపా రు. రెట్టించిన ఉత్సాహంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచైనా వర్గీకరణ సాధించి తీరుతామని ముక్తకంఠంతో తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్, ఎంఎస్పి నాయకులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి పేదలకు వరం : ఎంపి, ఎమ్మెల్యే

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహాయ నిధి పేదలకు వరం అని రాజంపేట పార్లమెంట్ సభ్యులు లోక్ సభ ఫ్లోర్ లీడర్ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, రైల్వేకోడూరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు.శు క్రవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో అందరి సమక్షంలో లబ్దిదా రులకు చెక్ లను అందజేశారు. ఓబుల వారిపల్లి మండలంలోని బాలిరెడ్డి పల్లికి చెందిన గజ్జల రమణారెడ్డి కి 1లక్షా 50 వేలరూపాయలు,బొమ్మవరానికి చెం దిన గద్దం పార్వతమ్మకు 80 వేలరూపాయ లు, చిట్వేల్ మండలంలోని తుమ్మచెట్లపల్లికి చెందిన తిరుమలరెడ్డి ప్రణతి కి 11 లక్షల రూపాయలు, భాకరాపురంకు చెందిన నయనాల తిరుమలేష్ తేజ కు 30 వేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమం లో ఎపి టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, సర్పంచ్ నాయని హరిక్రష్ణారెడ్డి, చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, ఎల్ వి మోహన్ రెడ్డి, రమణారెడ్డి,కె.ప్రసాద్ పాల్గొన్నారు.



టీడీపీ ముదిరాజ్ కమిటీ కన్వీనర్‌గా సుంకర

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల : తెలుగుదేశం పార్టీ కడప పార్ల మెంట్ ముదిరాజ్ (ముత్త రాసు) సాధికార సమితి కమిటీ కన్వీనర్‌గా ఎర్రగుంట్ల పురపాలికకు చెందిన సుంకర నాగేశ్వరరావును నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాసులురెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. సుంకరతో పాటు కమలాపు రం నియోజక వర్గానికి చెందిన వెంకట రమణయ్య, రామాంజ నేయులు, మణికంఠలను కమిటీ సభ్యులుగా నియమించారు. అలాగే పులివెందుల నియోజక వర్గానికి చెందిన నాగరాజు, వెంకట సుబ్బయ్య, లోకేష్, బద్వేల్ నుండి కె.శ్రీనివాసులు, ఎం.నాగ రాజు, జమ్మలమడుగు సి.నాగేంద్ర, జి.వెంకటరమణ, మైదు కూరు పి.రాంప్రసాద్ రావు, రమణయ్య, కడప నుండి భరత్‌కుమార్, ప్రొద్దుటూరు నియోజకవర్గం నుండి బి.ఓబు లేసులకు ఈ కమిటీలో స్థానం కల్పించారు. ఈ సందర్భంగా కన్వీనర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి జిల్లా కమిటీ కన్వీనర్ బాధ్యతలను అప్పగించడం సంతోషం కలిగిస్తోందన్నారు. పార్టీ అధిష్టానం నిర్దేశించిన లక్ష్యం మేరకు ప్రజల మధ్యకు వెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని సుంకర స్పష్టం చేశారు. అన్ని రంగాలలో వెనుకబడిన ముదిరాజ్ సామాజిక వర్గంలో చైతన్యం తేవడం ద్వారా టీడీపీ అభ్యర్థుల విజయానికి తనవంతు కృషి చేస్తానని నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు.

టీడీపీలో 50కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ముద్దనూరు మండలం కొలవలి గ్రామానికి చెందిన సుమారు 50 కుటుంబాలు శుక్రవారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. వీరికి నియోజకవర్గ కేంద్రమైన జమ్మలమడుగు పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పసుపు కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా భూపేష్ మాట్లాడుతూ జరగనున్న ఎన్నికల్లో టీడీపీ విజయానికి ప్రతి ఒక్కరు శ్రమించాలని కోరారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబును, ఎమ్మెల్యేగా తనను గెలిపించడం ద్వారా నియోజకవర్గ అభి వృద్ధికి బాటలు వేయాలని కోరారు. పార్టీలో చేరిన వారు వేణు గోపాల్, సాయి, కొండయ్య, సంజీవ్, పెద్దకొండయ్య, శీను, వెంకటకృష్ణయ్య, వెంకటసుబ్బయ్య, సుధాకర్, వెంకటరామ య్య, గంగయ్య, పులివర్దయ్య, ప్రసాద్, దేవరాజు, ఆనంద రావు, మణికుమార్, అలమారి వీరబ్రహ్మం, లక్ష్మణ్, వెంకట సుబ్బయ్య, జనార్దన్, గంగయ్య, హరి, రాజా, రాము, లక్ష్మీనారాయణ, రవి, ధనుంజయుడు, వెంకటేష్, పెద్ద వెంకటేష్, వంశీ, రాజేష్, సాయి, వెంకటకృష్ణయ్య, సుధాకర్, అద్బుత్, లక్ష్మణ్‌తో పాటు పలు కుటుంబాలు ఉన్నాయి.

గోడపత్రికలకు రంగుపూసిన వారిపై కేసు నమోదు చేయాలి: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల ప్రాంతంలో టీడీపీ మేనిఫెస్టో అంశాలను ప్రజలకు తెలియజేసేలా అంటించిన గోడపత్రికలకు రంగుపూసిన వారిపై కేసు నమోదు చేయాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆ మేరకు ఎస్పీకి ఆయన ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాగల ఎన్నికలకు సంబంధించి టీడీపీ మేనిఫెస్టో అంశాలను తెలియజేస్తూ వివిధ ప్రాంతాలలో వాల్‌పోస్టర్లు అంటించారన్నారు. ఈ పోస్టర్లపై కొందరు దుండగులు మేనిపెస్టో వివరాలను కనిపించకుండా రంగువేశా రన్నారు. తొండూరు, పార్నపల్లె, పైడిపాలెం తదితర ప్రాంతాల లో వాటిని చెడగొట్టారన్నారు.ఇవన్నీ సీసీ కెమెరాలు ఉన్న ప్రాంతంలోనే దుండగులు దుశ్చర్యలకు పాల్పడ్డారన్నారు. సీసీ కెమెరాలను పరిశీలిస్తే వారి వివరాలను తెలుస్తాయని తెలిపా రు. ఎన్నికల నేపధ్యంలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకో వడం శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తాయని తెలిపారు. ఈ నేరాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఎస్పీని కోరినట్లు రామగోపాల్‌రెడ్డి వెల్లడించారు.

ప్రతి కుటుంబానికీ అందుతున్న సంక్షేమ పథకాలు: డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రతి కుటుంబా నికి సంక్షేమ ఫలాలు సంతృప్త స్థాయిలో అందుతున్నా యని, ఇది ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పారదర్శక పాలనకు అద్దం పడుతోందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారుశుక్రవారం 'గడప గడపకు మన ప్రభుత్వం'లో భాగంగా...32 వ డివిజన్ కార్పొరేటర్ ఎస్. బి. జఫ్రుల్ల ఆధ్వర్యంలో జి డి ఎస్. స్ట్రీట్ సచివాలయం పరిధిలోని హబీబుల్ల స్ట్రీట్ సమీపంలోని పలు వీధులు, ప్రాంతాలను సందర్శిం చారు. తొలుత బాలాజీ గుడి వద్ద నుండి ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాద యాత్రలో జగన్మోహన్ రెడ్డి పేదల కష్టాలు తెలుసుకొని వారి సంక్షేమం కొరకు నవరత్నాల పథకాలను ప్రవేశపెట్టి ఎటువంటి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా అమలు చేస్తున్నారన్నారు. దేశంలో ఇన్ని రాష్ట్రాలు ఉన్నా ఇంత గొప్పగా పేదల గురించి ఆలోచించి సంక్షేమ పథకాలు అమలు చేయలేదన్నారు. సంవత్సరంలో ప్రతినెల క్యాలెండర్ పద్ధతిలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా నూతన సచివాలయ వ్యవస్థను తీసుకుని వచ్చి వాలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలను ఇంటి ముంగిటకు చేర్చా మన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల,మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిండు దీవెనలు అందించాలని కోరారు. అనంతరం జిజిఎంపి నిధుల నుండి రూ.40 లక్షల అంచనా వ్యయం తో సిసి రోడ్డు, డ్రైన్ కాలువకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్. బి. అంజాద్ బాషా చేతుల మీదుగా భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ బంగారు నాగయ్య యాదవ్, 32 వ డివిజన్ కార్పొరేటర్ జఫ్రుల్ల, ఇతర కార్పొరేటర్ షేక్ మహమ్మద్ షఫీ, అజ్మతుల్ల ఖాన్, అరీఫుల్ల, నాయకులు ఎస్. బి. అహ మ్మద్ బాషా, నరపురెడ్డి సుబ్బారెడ్డి, సుబాన్ బాషా, తోట కృష్ణ, జయచంద్రా రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, అబ్దుల్ రౌఫ్, లక్ష్మీనారాయణ, మహిళా నాయకురాల్లు టి పి సుబ్బమ్మ, పత్తి రాజేశ్వరి, మూలే సరస్వతి, నసీం సుల్తానా, మరియలు, నారాయణమ్మ, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్స్‌పోలియోను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-కడప : జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ నాగరాజు తన ఛాంబర్ యందు జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం పై ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాతో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లాలో మార్చి 3వ తేది నుండి 5వ తేది వరకు జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుంది, 2,28,131 మంది 5 సంవత్సరం లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయుటకు 2029 పోలియో బూత్ లు, 51 మొబైల్ టీమ్స్, 23 ట్రాన్స్ విట్ పాయింట్స్ ద్వారా, 8264 వాక్సినేటర్స్ మరియు 203 రూట్ సూపర్వైజర్ ద్వారా ఈ కార్యక్రమం చేయుటకు సర్వం సిద్ధంగా ఉందని భారత దేశములో పోలియో వ్యాధి లేనప్పటికీ పొరుగు దేశాలైన పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ మొదలగు దేశాల యందు పోలియో కేసులు ఉండుటవలన మన పిల్లల కొరకు ముందు జాగ్రత్తగా మన ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, అలాగే మన కడప జిల్లాలో 2006 తర్వాత పోలియో కేసులు నమోదు కాలేదన్నారు.వలసలు వచ్చినవారు, భవన నిర్మాణాలు జరుగు ప్రదేశాల యందు, ఇటుకల బట్టీల దగ్గర, అడవుల వద్ద ఉండు వారిని గుర్తించి వేయడం, అలాగే పట్టణాల లో మురికివాడ యందు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి 100 శాతం మందికి పోలియో చుక్కలు వేయుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జిల్లా టీకాల అధికారి డాక్టర్ ఉమా మహేశ్వర కుమార్ మాట్లాడుతూ మీడియా ద్వారా ప్రజలకు, ముఖ్యంగా 0-5 సంవత్సరం లోపు పిల్లల తల్లి తండ్రులకు ఈ కార్యక్రమం గురించి తెలియచేయు నట్లు మీడియా సహకరించాలని తెలియచేశారు. ఈ సమావేశం జిల్లా టీకాల అధికారి డాక్టర్ ఉమా మహేశ్వర కుమార్ గారు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శశిభూషన్ రెడ్డి, డాక్టర్ రవి బాబు, డాక్టర్ రమేష్, డాక్టర్ సునీత, మాస్ మీడియా అధికారిని భారతి, ఉప మాస్ మీడియా అధికారిని రమణమ్మ, కమ్యూనిటీ ఆరోగ్య అధికారి మునిరెడ్డి, ఆరోగ్య విస్తరణ అధికారి రాధాకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ళలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నియోజకవర్గ నాయకులు నంద కిషోర్ శుక్రవారం ప్రారంభించారు. ముందుగా నియోజకవర్గ నాయకులు ఈశ్వర్ రెడ్డి బ్యాటింగ్ చేయగా ఎక్కులూరి సిద్దు బోలింగ్ చేశారు. రమణయ్య టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నంద కిషోర్ మాట్లాడుతూ యువత ఒక్క క్రీడా రంగంలోనే కాకుండా అన్ని రంగాలలో వారి ప్రతిభను చూపించాలన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో యువత ఆలోచించి మంచి నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాన్, శ్రీను, రాజశేఖర్, రఫీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

రాజంపేట తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శిగా పొత్తూరి అశోక్ చౌదరి

విశాలాంధ్ర-రాయచోటి: రాజంపేట తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శిగా పొత్తూరి అశోక్ కుమార్ చౌదరిని నియమిస్తూ శుక్రవారం ఎంపిక చేశారు. రాజంపేట తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శిగా నన్ను ఎంపిక చేసినజాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి, లోకేష్ బాబుకి, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి, చమ్మర్తి జగన్మోహన్ రాజు కి రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి పార్లమెంటు తెలుగు యువత అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. రాజంపేట పార్లమెంటు పరిధిలో టిడిపి అభ్యర్థుల గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానన్నారు .టిడిపి మేనిఫెస్టో లోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ,ఏడాదికిమూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఇంటిలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అందరికీ అమ్మ ఒడి పథకాలతో ఇంటింటికీ వెళతామన్నారు.

కొత్త పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలో కొత్తగా మంజూరైన పింఛన్లను శుక్రవారం లబ్దిదారులకు అందజేశారు. ఆయా సచివాలయ కేంద్రాలలో చేపట్టిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. వరప్రసాద్ మాట్లాడుతూ 2019 ఎన్నికల ముందు అప్పటి ప్రతిపక్షనేతగా జగన్ తాము అధికారంలో రాగానే సామాజిక భద్రతా పింఛన్లు పెంపుచేస్తామని హామీనిచ్చారన్నారు. ఇచ్చిన మాట మేరకు రూ.2వేలు ఉన్న పింఛన్ మొత్తాన్ని రూ.3 వేలకు పెంచారని, జగన్ ఇచ్చిన హామీని నిలుపుకోవడం సంతోషంగా ఉందని వెల్లడించారు.

శ్రీరామ టెంపుల్ సచివాలయంలో: పట్టణ

పరిధిలోని శ్రీరామా టెంపుల్ సచివాలయ పరిధిలో కొత్తగా మంజూరైన 10 మందికి రూ.3వేల పింఛన్ సొమ్మును అందజేశారు. మంజూరైన ఈ పింఛన్లను ఉదయం 7 గంటల లోపే లబ్దిదారుల ఇంటి వద్దకు వెళ్లి చైర్మన్ వరప్రసాద్, కౌన్సిలర్ లక్ష్మిప్రసన్నల చేతులమీదుగా అందజేశారు. ఇందుకు కువైట్‌లో చనిపోయిన వ్యక్తి తరుపున ఆయన భార్య దరఖాస్తు చేసుకున్న 15రోజుల లోపే పింఛన్ సొమ్ము మంజూరుకావడం పట్ల ఆ వ్యక్తి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు రమణారెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టరు మురళీధర్, వైఎస్ఆర్‌సీపీ నాయకులు పద్మనాభరెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొండప్పకాలనీలో: పట్టణ పరిధిలోని పెద్ద కొండప్పకాలనీలో కొత్తగా మంజూరైన పింఛన్లను శుక్రవారం లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీ మేరకు రూ.3వేల వరకు పెంపుచేయడం శుభపరిణామన్నారు. దీంతో జగన్ పింఛన్ వినియోగదారులపై ఉన్న చిత్తశుద్ధి నిరూపించుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు రమణారెడ్డి, కౌన్సిలర్లు లక్ష్మి భార్గవి, లక్ష్మిప్రసన్న, శ్యామలాదేవి, సచివాలయ కన్వీ

నరు ప్రదీప్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బయమ్మతోట సచివాలయ పరిధిలో: పులివెందుల మున్సిపల్ పరిధిలోని బయమ్మతోట సచివాలయ పరిధిలో కొత్తగా మంజూరైన 14 మందికి పింఛన్లను శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ పింఛన్ల పెంపు విషయంలో ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన మాట నిలుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పింఛన్ పెంచడం పట్ల లబ్దిదారులు కూడా హర్షం వ్యక్తంచేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు రమణారెడ్డి కౌన్సిలర్లు కాంతమ్మ, శైలజ, ఖాదర్, బాలవెంకటేసు పాల్గొన్నారు.

ఆదిత్య కళాశాలలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్

విశాలాంధ్ర-మదనపల్లి: ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ స్పెషల్ క్యాంపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ఒంటిమిట్టపల్లెను దత్తత తీసుకొని ఏడు రోజులపాటు క్యాంపు నిర్వహిస్తారు. ఈ క్యాంపులో భాగంగా వివిధ కార్యక్రమాలు చేపడతారు . అందులో మొదటి రోజైన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు ఈ సర్వే ద్వారా వారి సమస్య లను తెలుసుకొని తద్వారా సమస్యలు సర్పంచ్ వాళ్ళతో చర్చించి పరిష్కరిస్తారు ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్స్ రామలింగారెడ్డి ప్రిన్సిపల్ డాక్టర్ కే సతీష్ బాబు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వై అరుణ్ కుమార్ రెడ్డి మరియు అధ్యాపకుడు కే మంజు బాలాజీ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

అభివృద్ధి సంక్షేమమే వైకాపా ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర- రామ సముద్రం: అభివృద్ధి సంక్షేమమే వైకాపా ప్రభుత్వ ధ్యేయమని మదనపల్లె నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ తెలిపారు గురువారం మండలంలోని కురిజల గ్రామంలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిజగన్ మోహన్ రెడ్డి పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని కొనియాడారు నవరత్నాల ద్వారా ప్రతి ఒక్క కుటుంబానికి లబ్ధి చేకూరింది అని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఎంపీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ప్రజలు గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పార్వతమ్మ ఎంపీపీ కుసుమకుమారి జెడ్పిటిసి రామచంద్రారెడ్డి సింగల్ విండో అధ్యక్షుడు కేశవరెడ్డి కన్వీనర్ నందకుమార్ రెడ్డి ఎంపీడీవో నారాయణస్వామి డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులుదొడ్డిపల్లి ఆనంద భాస్కర్ గౌడ్ కనగాని గెవన్న సిహెచ్ ప్రకాష్ అంబరీష్ నారాయణ స్వామి కృష్ణప్ప శివ పాల్గొన్నారు

సమాజ సేవలో మిట్స్ ఎన్ఎస్ ఎస్ విద్యార్థులు

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లె సమీపం లో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ యన్ ఎస్ ఎస్ వారు స్పెషల్ క్యాంపు ను నిర్వహించినారు. ఈ కార్యక్రమం లో బాగంగా ఈ నెల 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు బి.కొత్తకోట మండలం లోని శీలంవారిపల్లి లో సమాజ సేవ కార్యక్రమములు చేయబోతున్నారు అని కళాశాల ప్రిన్సిపల్ డా. సి యువరాజ్ అన్నారు. కళాశాల నుండి స్పెషల్ క్యాంపు ను ప్రిన్సిపాల్ యువరాజ్ ప్రారంభించారు. స్పెషల్ క్యాంపు లో బాగంగా 50 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శీలంవారి పల్లి లో పరిసరాల పరిశుభ్రత, స్కూల్ పరిసరాల శుభ్రత, ఆరోగ్య భద్రత అవగాహన సర్వే, అక్షరాస్యత సర్వే, మొక్కలు నాటడం, రోడ్డు మరమ్మతులు, డ్రైనేజీ పరిశుభ్రత, వర్షపు నీరు సంరక్షణ మరియు ఆధునిక వ్యయసాయ విధానాల అవగాహన మొదలగు కార్యక్రమాలు చేపట్టబోతున్నారని ఆయన తెలియజేసారు. ఇలాంటి ఉపయోగకరమైన కార్యక్రమాన్ని చేయడానికి సహాయపడిన గ్రామ సర్పంచి నాగిరెడ్డి కి, గ్రామ పెద్దలకు మరియు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ అడ్మినిస్ట్రేషన్ డా. శ్రీమంత బసు, వైస్ ప్రిన్సిపల్ డా. కమల్ భాష, యెన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం



విశాలాంధ్ర-పీలేరు :-మండలం లోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో 2024-25 విద్యాసంవత్సరానికి చట్టం 2009 సెక్షన్ 12 (సీ) ప్రకారం ఒకటవ తరగతిలో 25% ఉచిత ప్రవేశాలు కల్పించబడినవి. అర్హులైన వారు మార్చి 14 వ తేది లోపు సంబంధిత వెబ్సైట్లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పీలేరు మండల విద్యాశాఖ అధికారి లోకేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల కార్యాలయాల్లో ఉచితంగా దరఖాస్తు చేయబడుతుందని, అందుకు ఒకటవ తరగతికి ఆరు సంవత్సరాలు నిండిన బాలబాలికలు, సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారు,భూమి లేని వ్యవసాయ కూలీలు, ఎస్సీ ఎస్టీలు, దివ్యాంగులు అర్హులని తెలిపారు. ఉచిత ప్రవేశాల పై మండలంలో ప్రతి ఒక్కరూ విస్తృత పప్రచారం కల్పించాలని కోరారు. వివరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 14417 లేదా హెల్ప్ లైన్ నెంబర్ 9503666864 లేదా పీలేరు మండల విద్యాశాఖ కార్యాలయంలో నేరుగా సంప్రదించవచ్చునని తెలిపారు.

ఛలో సీఎం క్యాంప్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని అణచివేయడం దారుణం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ను గృహనిర్బంధం చేయడం అప్రజాస్వామికం
సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యం సాంబశివ

విశాలాంధ్ర-మదనపల్లి : ఆంద్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా,విభజన హామీలు అమలు చేయాలని శుక్రవారం విద్యార్థి,యువజన సంఘాలు చేపట్టిన చలో సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని ఎక్కడికక్కడ విద్యార్థి, యువజన సంఘం నాయకులను అరెస్టు చేయడాన్ని, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ను గృహనిర్బంధం చేయడం అప్రజాస్వామికం అని అరెస్టు చేసిన వారిని తీక్షణమే విడుదల చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యం సాంబశివ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.రాష్ట్రానికి ప్రత్యేక హెూదా వస్తే అనేక పరిశ్రమలు వచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు దక్కుతాయని,చదువు పూర్తయిన వారు వేరే రాష్ట్రాలకు ఉపాధి కోసం వెల్లవలసిన అవసరం ఉండేది కాదన్నారు. నేపథ్యంలో విద్యార్థి, యువజన సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు చలో సీఎం క్యాంప్ ఆఫీస్‌కు పిలుపునిచ్చారన్నారని తెలిపారు. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు ఎంపీలు రాష్ట్రానికి ప్రత్యేక హెూదా విభజన హామీలు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయడంలో ఐదు సంవత్సరాలలో పూర్తిగా వైఫల్యం చెందారని ఆరోపించారు. రాష్ట్రానికి అన్ని విధాల అన్యాయం చేస్తున్న బీజేపీతో చేతులు కలపడం దుర్మార్గమైన చర్య అన్నారు.

వెనుక బడిన వర్గాలకు అభివృద్ధి చేయడమే చంద్రబాబు లక్ష్యం

బాబు షూరిటీ-భవిషత్తు గ్యారంటీ కార్యక్రమంలో నల్లారి

విశాలాంధ్ర-పీలేరు: కెవి పల్లి పెట్టుబడులు రప్పించి, సంపద సృష్టించి, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం, వెనక బడిన వర్గాలకు అభివృద్ధి చేయడమే చంద్రబాబు లక్ష్యమని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు.కేవీ పల్లి మండలంలోని దేవాండ్ల పల్లి,జిల్లేళ్ల మంద తాండా,నగరి,శెట్టిపల్లి, వడ్డిపల్లెలు, తదితర గ్రామాల్లో బాబు షూరిటీ-భవిషత్తు గ్యారంటీ కార్యక్రమం రెండవ రోజు కోనసాగించారు. ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు పేదల సంక్షేమం కోసం పెళ్లికానుక, చంద్రన్న భీమా, క్రిస్మస్ కానుక,రంజాన్ తోఫా సంక్రాంతి కానుక,అన్నా క్యాంటీన్ లాంటి పథకాలు తీసుకోవచ్చారని, 2019లో వైసిపి అధికారంలోకి రాగానే వాటిని రద్దు చేసి పేదల నోటి కాడ కూడు లాగిన జగన్ రెడ్డికు ప్రజలు గద్దె దింపడం ఖాయమన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే రద్దు చేసిన పథకాలు మళ్ళీ అమలు చేసి అందరికి అందుబాటులోకి తీసుకోవస్తామన్నారు.కేవీ పల్లి మండలం జిల్లేళ్ల మంద గ్రామం పూర్తిగా సీసీ రోడ్లు, డబుల్ రోడ్డు, హెల్త్ సెంటర్లు, సబ్ స్టేషన్ నిర్మాణాలు చేపట్టి,దేవాండ్ల పల్లి నుండి మిగతా గ్రామాలకు వెళ్లాలంటే తెప్పల్లో తిరిగే సమయంలో పించా నదిపై వంతెనలు నిర్మించి వారధిగా నిలిచింది నల్లారి కుటుంబమేననిఅన్నారు. తమ తండ్రి అయిన స్వర్గీయ నల్లారి అమరనాథ రెడ్డిగారి కాలంలో విద్యుత్ లేని సమయంలో రెస్కో కరెంటు తెప్పించి అందరికి సేవా కార్యక్రమాలు చేసి, అందరికి అండగా నిలిచామని అన్నారు.వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే గ్రామాల వారీగా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు,అనుబంధ సంఘాలు,నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

టిడిపి కార్యకర్తలకు పిలుపు ఇచ్చిన రవిచంద్ర రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తొలి మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి టిడిపిని ఆదరించి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పీలేరు నియోజకవర్గంలో రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యేగా గెలిపించుటకు కృషి చేయాలని రాజంపేట పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కుప్పం రవిచంద్ర రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా జననేత, మంచి మనిషి పీలేరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కెవిపల్లి మండలంలో పర్యటన సందర్భంగా కుప్పం రవిచంద్ర రెడ్డి ఆయన అనుచర వర్గం నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి వెంటే ఉండి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుప్పం రవిచంద్ర రెడ్డి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్, 18 ఏళ్ల నిండిన స్త్రీకి ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500 రూపాయలు, ప్రతి రైతుకు ప్రతి ఏటా ప్రతి ఏడాది 20,000, బీసీలకు రక్షణ చట్టం తెచ్చి రక్షణ కల్పించడం ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితము ముఖ్యంగా నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు ప్రతి నిరుద్యోగి యువగళం నిధి కింద నెలకు ?3,000 భృతి చెల్లించడం జరుగుతుందని ఆయన అన్నారు.అలాగే ఆదాయం రెట్టింపు చేసి పేదలను సంపన్నులను చేయడమే టిడిపి లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. తమ నేత జనం మెచ్చిన నేత టిడిపి పీలేరు నియోజకవర్గ అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని పీలేరు నియోజకవర్గం ప్రజలు ఆదరించి గెలిపించాలని ఆయన కోరారు తెలుగుదేశం పార్టీని గెలిపించుకుందాం, నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిని చేద్దాం, పీలేరు ఎమ్మెల్యేగా నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి గెలిపించుకుందామని ఆయన ఇంటింటా ప్రచారంలో పాల్గొని ప్రజలకు ఇంటింట ప్రచారం నిర్వహించారు.

రాజంపేట పార్లమెంట్ టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడిగా పులకంటి సురేంద్ర

విశాలాంధ్ర-మదనపల్లి : రాజంపేట పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షుడిగా పులకంటి సురేంద్ర ఎన్నికైనట్లు రాజంపేట పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాలగిరి దొరస్వామి నాయుడు తెలి పారు. తంబళ్లపల్లె నియోజక వర్గం కురబలకోట మండలం తుమ్మ చెట్ల పల్లి గ్రామానికి చెందిన పులకంటి సురేంద్ర టీడీపీ పార్టీ లో ఎన్నో ఏళ్ళ గా కొనసాగుతున్నారు. ఆయన తండ్రి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం పనిచేశారు. తరతరాలుగా ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసిన కుటుంబం గా పేరుపొందింది. ఆయన కుటుంబంతో పాటు ఆ గ్రామస్తులందరూ టిడిపి పార్టీకి ఆనాటి నుండి అండగా నిలుస్తున్నారు. పార్టీకి నిస్వార్ధంగా సేవలు అందించిన పులకంటి కుటుంబానికి కీలక పదవి దక్కింది. రాజంపేట పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి సుగవాసి సుబ్రమణ్యం చేతుల మీదుగా రాజంపేట పార్లమెంటు జిల్లా ఉపాధ్యక్షుడి నియామక పత్రాన్ని అందుకున్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సురేంద్రకు ఎంపీ అభ్యర్థి సూచించారు. ఈ పదవి రావడానికి సహకరించిన ఎంపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి,నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, రాజంపేట పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు,తంబళ్లపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి జై చంద్రారెడ్డి, సీనియర్ నాయకుడు సీడ్స్ మల్లికార్జున నాయుడు, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి యాలగిరి దొరస్వామి నాయుడు,లకు కృతజ్ఞతలు తెలిపారు.

యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలి

విశాలాంధ్ర-పీలేరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా జగన్మోహన్ రెడ్డి కష్టపడి 22 మద్యం బ్రాండ్ లను తెచ్చాడని తెలుగుయువత,టీఎన్ఎస్ఎఫ్ నాయకులు మద్యం బాటిళ్లు చూపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు.పీలేరు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి పఠాన్ మౌలా,టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి అబ్బురి చంద్రబాబునాయుడులు మాట్లాడుతూ జగన్రెడ్డియువతలకుఉద్యోగాలుఇవ్వడంమానేసిమద్యం,గంజాయిఅందిస్తున్నాడు.రకరకాల మద్యం బ్రాండ్లు తెచ్చి యువత భవిష్యత్తును నాశనం చేశారు. ఒక్కసారి ఆలోచించి వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన ని గెలిపించండి. రాష్ట్రాన్ని కాపాడుకుందాం యువత భవిష్యత్తును కాపాడుకుందాం అంటూ ఆయన యువతను విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో టీఎన్ఎస్ఎఫ్ రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు ముబారక్, పీలేరు నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్టీఆర్ నఫీస్,నాయకులు భానుప్రకాష్,సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభివృద్ధి సీఎం జగనన్న ధ్యేయం: ఎంపి మిథున్‌రెడ్డి

విశాలాంధ్ర- ఓబులవారిపల్లి : ప్రజాభివృద్దే ధ్యేయంగా ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరి పాలన సాగిస్తున్నారని ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు కొనియాడారు. మండల పరిధిలోని మంగంపేట గ్రామ సచివాలయంలో ఆర్ఆర్ సెంటర్-1 గ్రామ పరిధిలో గల ఆర్ఆర్-1 నందు ఇంటి స్థలాల అనుభవ ధృవీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్యానెల్ స్పీకర్, పార్లమెంటు సభ్యులు పీవీ మిథున్ రెడ్డి , ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులుతో కలిసి అర్హులైన 1028 మందికి పట్టాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎంపీ నితిన్ రెడ్డికి ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులకు రైల్వే బోర్డు మెంబర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గజమాలను క్రేన్ సహాయంతో వారికి వేసి తమ అభిమానం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, జిల్లా సుకుమార్ రెడ్డి, తల్లెం భరత్ కుమార్ రెడ్డి, కొలారి మధుసూదన్ రెడ్డి, రమణారెడ్డి,ఆర్డీవో మోహన్ రావు,సిపిఐ సుదర్శన్ రెడ్డి,వైఎస్ఆర్పిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ హేమన వర్మ, డైరెక్టర్ శ్రీనివాసులు, సర్పంచ్ సుధాకర్ ,ఎంపిటిసి హరిబాబు, నారాయణరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే భూమిపూజ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి శుక్రవారం భూమిపూజ చేశారు. అందులో భాగంగా మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో రూ.40లక్షలతొ సిమెంట్ రోడ్డు డ్రైనేజి కాలువలకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. అదేవిధంగా గోపవరం పంచాయతీలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ నందు సిమెంట్ రోడ్డు కొరకు భూమిపూజ, ఆర్టీఓ ఆఫీస్ వద్ద గల జగనన్నా లే అవుట్ ఎంఐజి ఆర్చికి భూమిపూజ చేశారు. పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశామని, అందులో భాగంగానే ఈ పనులను భూమిపూజ చేయడం జరిగిందన్నారు. పట్టణ ప్రజలకు ఏ సమస్య ఉన్న పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానని, డ్రైనేజి, కాలువల నిర్మాణాలకు పెద్దపీట వేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బి.లక్ష్మీదేవి నాగరాజు, వైకాపా రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్‌కంప్లైంట్ అథారిటీ మెంబర్ కాకర్ల నాగశేశారెడ్డి, జేసీఎస్ కోఆర్డినేటర్ కల్లూరు నాగేంద్ర, 15వ వార్డు కౌన్సిలర్ సుబ్బారెడ్డి, పిట్లా బాలాజి, గోపవరం సర్పంచ్ గద్దె మోషే, మాజీ సర్పంచ్ దేవిప్రసాద్ రెడ్డి, ఓబయ్య యాదవ్, మార్కెట్‌యార్డ్ కమిటి మెంబర్ మేరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు

విశాలాంధ్ర – సుండుపల్లె : మండలంలోని ఎంకేఆర్ జూనియర్ కళాశాలలో శనివారం ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. ఇంటర్ ప్రథమ సంవత్సరం 244 మంది విద్యార్థులు పరీక్ష రాయా ల్సి ఉండగా 31 మంది విద్యార్థులు గైరాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ శైలజ తెలిపారు.పరీక్షా కేంద్రం వద్ద ఎస్ఐ ఎస్ కె ఎం 144 సెక్షన్ అమలు చేశారు. శనివారం నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం కానున్నాయి.

ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన తప్పనిసరి

విశాలాంధ్ర –రాజంపేట: ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఐసిటిసి కౌన్సిలర్ వెంకట సుబ్బయ్య, టిఐఎన్జీవో ప్రెసిడెంట్ యేసు రత్నం ప్రాజెక్టు మేనేజర్ ఇందిరలు అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రం లోని మారుతి ప్రసన్న ఎదురుగా ఉన్నటువంటి ప్రధాన రహదారిలో ఎయిడ్స్ పై కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించి భవన నిర్మాణ కార్మికులకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అనంతరం జానపద గేయాల ద్వారా ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించి వారిని చైతన్యవంతులు చేశారు.

జగనన్న ఇళ్లతో పేదలు అప్పులపాలు : బత్యాల

విశాలాంధ్ర-రాజంపేట : వైయస్ జగన్మోహన్ రెడ్డి పాద యాత్రలో గృహ నిర్మాణాలపై కల్లబొల్లి కబుర్లు చెప్పి పేదలకు ఏడాదికి 5 లక్షలు చొప్పున 25 లక్షల ఇళ్ళు నిర్మించి ఉచితంగా అందజేస్తామని హామీ ఇచ్చి మాట తప్పి, మడమ తిప్పి ఉచితంగా ఇవ్వకపోగా గృహాలు నిర్మించుకోకపోతే పట్టాలు రద్దు చేస్తామని బెదిరించి, పేదల చేత అప్పు చేసి ఇళ్ళు కట్టించి వారికి బిల్లులు కూడా చెల్లించక జగనన్న ఇళ్ల నిర్మాణాలతో పేదలను అప్పులు పాలు చేశారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి బత్యాల చెంగలరాయుడు ఆరోపించారు. శుక్రవారం బత్యాల భవన్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇళ్ల పేరుతో డ్వాక్రా మహిళలు ఒక్కొక్కరికి రూ 35 వేలు చొప్పున రూ 3,866 కోట్లు అప్పు తెచ్చి మహిళల నెత్తిన వేల కోట్లు అప్పులు నెత్తిన వేశారని అన్నారు. టిడ్కో ఇళ్లను తాకట్టు పెట్టి పదివేల కోట్లు అప్పు తెచ్చారని, ఋణకాల పరిమితి తీరిపోవడంతో బ్యాంకుల నుంచి లబ్దిదారులకు నేరుగా నోటీసులు అందుతున్నాయని తెలిపారు. ఓ టి ఎస్ పేరుతో ఎన్టీఆర్ చంద్రబాబు ఉచితంగా అందించిన ఇళ్లకు బలవంతంగా పదివేల నుండి రూ 30 వేలు జగన్ రెడ్డి వసూలు చేశారని ఆరోపించారు. జగన్ రెడ్డి కేంద్రం ఇచ్చిన రూ 1.80 లక్షలతోనే సరిపెట్టాడు కానీ రాష్ట్ర నిధులు కేటాయించలేదని ఆరోపించారు. సిమెంటు, స్టీల్ ధరలు విపరీతంగా పెంచి పేదలపై భారం మోపుతున్నారని విమర్శించారు. టిడిపి ఆవిర్భావం మునుపు పక్కా గృహాలు లేవని, ఎన్టీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే పక్కా గృహాల నిర్మాణం ప్రారంభమైందని తెలియజేశారు. చంద్రబాబు ఐదేళ్ల పాలనలో 12,56,374 పక్కా గృహాలు నిర్మించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్ రాజు, కౌన్సిలర్ తుపాకుల అశోక్ కుమార్, డి ఆర్ ఎల్ మణి, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు రేవూరి వేణుగోపాల్, జ్యోతి శివ తదితరులు పాల్గొన్నారు.

సరెండర్ లీవుల ఎన్‌క్యాష్‌మెంట్ విడుదల చేయాలి

మంత్రి సురేష్ బాబును కోరిన పి.సుబ్బరాయుడు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సరెండర్ లీవుల ఎంక్యాష్ మెంట్ విడుదల చేయాలని ఏపీ మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ పోరుమామిళ్ల సుబ్బరాయుడు శుక్రవారం సెక్రటరేట్‌లో జరిగిన మున్సిపల్ మీటింగ్‌లో పురపాలక శాఖ మంత్రి సురేష్‌బాబును, ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీలక్ష్మిలను అడిగారు. క్లీన్ శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ పరిధిలోకి వచ్చే 9క్యాటగిరీలకు చెందిన వారైన మున్సిపల్ వర్కర్లు 21వేలు, 24500 వర్తించే జీఓ నెంబర్ 233ను అన్ని ఏఐటీయూసీ తదితర కార్మిక సంఘాల వారిని ఆహ్వానించి మంత్రి సురేష్‌బాబు, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు శ్రీలక్ష్మిలు విడుదల చేశారు. ఈ సంధర్భంగా ఏఐటీయూసీ తదితర కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేశారు. అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాడినందు వల్లనే ప్రభుత్వం దిగివచ్చి కార్మికుల డిమాండ్లను అంగీకరించి అమలు చేస్తోందన్నారు.

అయితే ఇంజనీరింగ్ విభాగ కార్మికులకు వారి వృత్తి ఆధారిత పేర్ల నమోదు వారికి ఆ మేరకు వేతనాలు చెల్లింపు జీవోల అమలు మరియు పర్మినెంట్ కార్మికుల సరెండర్ లీవ్‌ల ఎంకాష్య మెంట్ విడుదల, జీపీఎఫ్ ఖాతాలు తెరవాలని పెండింగ్‌లో ఉన్నవన్ని ఎలక్షన్ కోడ్ రాకముందే కార్మికులకు అంది వ్వాలని లేనిపక్షంలో కార్మికులు ఈ ప్రభుత్వాన్ని విశ్వసించ చరని తెలిపారు. ఈ చర్చల్లో ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట మాల్యాద్రి, సమితి సభ్యులు కోటి వీరాంజనేయులు, వైఎస్సార్‌టీయూసీ నాయకులు వైవి రమణ, స్వతంత్ర సంఘాల నాయకులు శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నుండి వైసిపిలో చేరిక

విశాలాంధ్ర రైల్వేకోడూరు : మండలం ఓబనపల్లి గ్రామపంచాయతీలోని బయనపల్లి, సింగిరివారిపల్లి, ఎర్రమిట్ట, ఓ కొత్తపల్లి, వడ్డిపల్లి, అరుంధతివాడ తదితర గ్రామాలకు చెందిన టిడిపి కి చెందిన 1000 కుటుంబాల వారు శుక్రవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో రాజంపేట పార్లమెంట్ సభ్యులు లోక్ సభ ఫ్లోర్ లీడర్ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి రైల్వేకోడూరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు సమక్షంలో వైసిపిలో చేరారు. వైసిపి లో చేరిన వారికి ఎంపి, ఎమ్మెల్యే వైసిపి లో చేరిన వారికి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వైసిపి చేరిన వారికి పార్టీలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని ఎంపి ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఎపి టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, ఉప సర్పంచ్ తోట శివసాయి, పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ తీగల తగిలి వ్యక్తి మృతి

విశాలాంధ్ర –సుండుపల్లె: ముడంపాడు గ్రామపంచాయతీలోని జనార్ధన్ రెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న మేకల ద్వారక నాథ్(45)మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు వివరాలులోకి వెళ్తే వారం రోజుల క్రితం కుందేళ్ళ వేట కోసం కరెంటు తీగలను తీసి అదే తీగలు తగిలి గాయాలు పాలై ఆసుపత్రికి తరలించారు. కడప హాస్పిటల్ నుంచి తిరుపతి రుయాకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడని వారి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ ఎస్ కే యం హుస్సేన్ తెలిపారు.

సూపర్ సిక్స్ పథకాలపై విస్తృత ప్రచారం:టిడిపి

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ప్రధాన ప్రతిపక్షం నాయకులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అద్వర్యంలో ప్రవేశ పెట్టిన జనరంజకమైన సూపర్ సిక్స్ పథకాలపై టిడిపి మహిళా నాయకురాలు నగిరిపాటి రేవతి స్థానిక టిడిపి నాయకులతో కలిసి విస్తృత ప్రచారం చేపట్టారు.టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు అద్వర్యంలో శుక్రవారం కోడూరు టౌన్ లో ముఖ్య నాయకులను కలిసి టిడిపి కి సంపూర్ణ మద్దతుతో ఆదరించాలని కోరారు.ఈ సందర్భంగా రేవతి మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎన్నికల్లో అందరం కలిసి సమన్వయంతో పనిచేసి తెలుగుదేశంపార్టీని విజయ పథాన నడిపిద్దామని కోరారు. స్థానిక టిడిపి నాయకులను, కార్యకర్తలను, మహిళా కార్యకర్తలను వెంట పెట్టుకుని ముఖ్య నాయకుల నివాసాలకు వెళ్లి ఆప్యాయంగా పలకరించి టిడిపి మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేసి వారిలో చైతన్యం తీసుకువచ్చారు.మహిళా నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం, బాలుఇంది రమ్మ, చిన్న తదితరులు పాల్గొన్నారు.

పులివెందులలో ఒక్కటైన చిరకాల ప్రత్యర్థులు

(మొదటి పేజీ తరువాయి) పట్టించుకోవడం కానీ, స్తబ్దుగా గా ఉండడానికి కారణాలు గాని అడిగి తెలుసుకున్నట్లు లేదు. ఇందుకు తోడు ఆయన వైసీపీ కుటుంబంతో లాలూచీ పడినట్టు తెలుగుదేశం పార్టీ అధినేతలే అంటున్నట్లు తెలియడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యానని సతీష్ రెడ్డి చెప్పడం జరిగింది.అప్పటి నుంచి పార్టీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. ఎన్నికలప్పుడైనా సతీష్ రెడ్డితో టిడిపి మంతనాలు చేస్తుందని భావిస్తూ వచ్చినా అదేమీ జరగలేదు .తీరా వైసిపి నేతలు కలిసి ఇచ్చిన మరుసటి రోజు టిడిపి నేత ,పులివెందుల అభ్యర్థి బీటెక్ రవి కలవడం జరిగింది. అయితే వైసీపీ నేతలు కలిశాక వారు కలవడాన్ని సతీష్ ప్రాధాన్యం గా తీసుకోలేదని పిస్తోంది.

ఆరంగేట్రం నుంచి ఆ కుటుంబ ప్రత్యర్ధి గా: వైసీపీలో చేరిన టిడిపి నేత సతీష్ రెడ్డి రాజకీయ ఆరంగేట్రం నుంచి వైఎస్ కుటుంబానికి ప్రత్యర్ధిగా ఉంటూ వస్తున్నారు. పార్టీ నిర్మాణానికి గట్టి కృషి చేశారు. ప్రతి ఎన్నికల్లో పోటీ చేస్తూ వైఎస్ కుటుంబాన్ని ఎదుర్కొంటూ వస్తున్నారు . సతీష్ రెడ్డి 1999 నుంచి 2009 వరకు దివంగత వైఎస్ పై పోటీ చేస్తూ వచ్చారు. ఆయన మరణానంతరం వైసిపి ఆవిర్భావం నుంచి ఆయన తనయుడు వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డితో పోటీ చేస్తూ వచ్చారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ నేతగా, పిసిసి అధ్యక్షుడిగా, శాసన సభ ప్రతిపక్ష నేతగా, ముఖ్యమంత్రిగా రాజకీయ ప్రస్థానం కలిగిన రాజశేఖర్ రెడ్డి తో పోటీ చేస్తూ ప్రత్యర్థిగా కొనసాగడం అంటే ఆషామాషీ రాజకీయ పోరు కాదు.సతీష్ రెడ్డి తన రాజకీయ ప్రయాణంలో ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొన్నారు.రాజశేఖర్ రెడ్డి మొదటి సారి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు వేముల మండలం వేల్పులలో జరిగిన పోలీసు కాల్పుల ఘటనలో ఇద్దరు చనిపోయారు .ఆ సంఘటనలో సతీష్ రెడ్డి ఆరు నెలపాటు జైలుకు వెళ్లి రావడం జరిగింది. వీటితో పాటు పలు ఆటుపోట్లు సమస్యను ఎదుర్కొంటూ పార్టీని పటిష్టం చేసుకుంటూ వచ్చారు. అలా కొనసాగుతూ వస్తున్న ఆయన 2019 ఎన్నికల తర్వాత పార్టీ పట్ల మౌనంగా ఉంటూ వచ్చారు. 2020లోనే పార్టీకి రాజీనామా చేశానని చెప్పుకొచ్చారు. అయితే ఆయన ఏ పార్టీకి వెళ్తున్నట్టు గాని, తిరిగి టిడిపిలో చేరుతున్నట్లుగాని , అలాంటి ప్రయత్నాలు చేస్తున్నట్లు గాని కనిపించలేదు.

దీంతో సతీష్ రెడ్డి రాజకీయ భవితవ్యం ఏమిటి?ఆయన ఎలాంటి నిర్ణయాలు తీసుకోనున్నారు ?అనే అంశాలపై చర్చ జరుగుతూ వచ్చాయి . ఈ నేపథ్యంలో మూడు రోజుల క్రితం వైసీపీ నేతలు మేయర్ సురేష్ బాబు, మాజీ మంత్రి రామ సుబ్బారెడ్డిలు వెళ్ కూడా సతీష్ రెడ్డి ని కలవడం, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కలవమన్నాడని చెప్పడంతో ఆయన ఆ పార్టీలో చేరేందుకు నిర్ణయం తీసుకున్నట్టు తెలిస్తోంది. ఈ మేరకు శుక్రవారం విజయవాడలో ముఖ్యమంత్రి జగన్ ను కలిసి పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎంపి అవినాష్ రెడ్డి,మేయర్ సురేష్ బాబు ,మాజీ మంత్రి రామ సుబ్బారెడ్డిలతో పాటు వేంపల్లి జెడ్పిటి సభ్యుడు రవికుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. సతీష్ రెడ్డి టీడీపీలో చాలా కాలంలో కొనసాగి మంచి అనుచరులు, వర్గాన్ని కలిగి ఉంటూ ఇప్పుడు వైసీపీలో చేరడంతో ఆ పార్టీకి ప్రయోజనం చేకూరడంతో పాటు టిడిపికి నష్టం కలిగించే పరిణామంగానే చెప్పుకోవాలి. మరి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ,జిల్లా నేతలు పులివెందులలో సతీష్ రెడ్డి వైసీపీలో చేరడం వల్ల జరిగే నష్టాన్ని పూడ్చుకోడానికి ఎలాంటి ప్రయత్నాలు చేస్తారనేది చూడాలి.

సిమెంటు పరిశ్రమల సిండికేట్

సామాన్య ప్రజలకు అందుబాటులో లేని ధరలు: సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : జిల్లాలో విస్తారంగా లభ్యమయ్యే నాపరాయి ఆధారంగా సిమెంటు పరిశ్రమల ఏర్పాటు కోసం భూములు, ఇల్లు త్యాగం చేసిన కడప జిల్లా ప్రజలకు సిమెంట్ పరిశ్రమల యాజమాన్యాలు సిండికేట్ తో సిమెంటు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ఆరోపించారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడప జిల్లాలో భారతి, జువారి, ఇండియా, కోరమండల్, దాల్మియా సిమెంటు పరిశ్రమల ఏర్పాటుకు భూములతో పాటు కరెంటు నీళ్లు అందించిన జిల్లా ప్రజానీకానికి ఉపాధి అవకాశాలు కల్పించకపోగా కాలుష్య నియంత్రణ ప్రమాణాలు పాటించకపోవడం వల్ల పరిశ్రమల పరిసరాల్లో వ్యర్థాలతో పంట దిగుబడి తగ్గడమే కాకుండా, నివాస ప్రాంతాల్లో కాలుష్య కారకాలతో ప్రజల శ్వాసకోశ సంబంధ వ్యాధులతో బాధపడుతున్నారని వారు విమర్శించారు. అరికట్టాల్సిన కాలుష్య నియంత్రణ బోర్డు యాజమాన్యాలకు తొత్తులుగా పనిచేస్తున్నారని వారు విమర్శించారు వారు విమర్శించారు. సిమెంటు ఉత్పత్తికి అవసరమైన వనరులన్నీ జిల్లా నుండి పొందుతున్న యాజమాన్యాలు జిల్లా ప్రజల కు మాత్రం అధిక ధరలకు విక్రయించడం విచారకరమన్నారు. కోల్పోయిన వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని నమ్మవలసి కొంతమందికి మాత్రమే ఇచ్చి మొండి చెయ్ చూపించారన్నారు. పనిచేసే కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయకుండా విభాగాల వారీగా కాంట్రాక్టర్లు కట్టబెట్టి కార్మికులపై పని భారాన్ని పెంచి ప్రశ్నించే వారి పని పట్టేందుకు ప్రైవేటు సైన్యాన్ని పెంచి పోషిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. పరిశ్రమల ద్వారా వచ్చే ఆదాయాన్ని కొంత భాగం స్థానికంగా పర్యావరణ పరిరక్షణ కోసం, విద్య వైద్యం వంటి వాటికి ఖర్చు పెట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని వారన్నారు. యాజమాన్యాల వైఖరి మార్చుకోకపోతే ప్రత్యక్ష ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేసి బాదుల్లా, జిల్లా సమితి సభ్యులు కే మునయ్య పాల్గొన్నారు.

ఆర్టీసీ లైసెన్స్ పోర్టర్సు కూలీలకు కొత్త రేట్లు పెంచాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : శుక్రవారం కడప నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ కార్గో ఆవరణలో ఏపీ ఎస్ ఆర్టీసీ లైసెన్స్ పోర్టర్సు ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం కడప సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీ యూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆర్.టి. లైసెన్స్ పోర్టర్స్ కు కొత్త కూలీ రేట్లు పెంపురం అగ్రిమెంటు చెయ్యాలి. ఆర్.టి.సి కార్గోలో లోడింగ్ అన్ లోడింగ్ పనులు నిర్వహించు హమాలీ పోర్టర్స్ కు ఎగుమతి, దిగుమతి కూలీ రేట్లు పెంచి రెండు సంవత్సరాలు ౦దాటిపోయిందన్నారు. గత అగ్రిమెంటు 15.02.2021 తేదిన జరిగింది. దీని ప్రకారం కార్మికులకు గత అగ్రిమెంటు 14.02.2023 నాటికి ముగిసిందన్నారు. కార్మికులకు గత అగ్రిమెంటు ప్రకారం కొత్తకూలీ రేట్లు పెంచాలన్నారు. ప్రస్తుతం మార్కెట్లో అన్ని రకాల నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా. బియ్యం, ఉప్పు, పప్పు, కూరగాయాలు కాక పంటగ్యాను కరెంటుబిల్లులు ఇంటి అద్దెలు, చెత్తవచ్చు, పెట్రోలు చార్జీలు బస్సు టికెట్లు రైలు టికెట్లు సినిమా టిక్కెట్లు మొదలగు అన్ని పెరిగినవి ఇవేకాక పిల్లల చదువుల ఖర్చులు అన్ని పెరిగినందు వల్ల ప్రభుత్వం ప్రస్తుతం ఇచ్చుకూలీ కార్మికులకు సరిపడదం లేదన్నారు. నేటి ధరలకు అనుగుణంగా కార్మికులకు కూలీ రేట్లు పెంచి కార్మికులకు న్యాయం చేయాలన్నారు. కార్మికులకు సామాజి క భద్రత సాంఘీక బద్రత సౌకర్యాలు ఏర్పాటుచేయాలని. వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దే. మద్దిలేటి. ఏపీఎస్ఆర్టీసీ లైసెన్స్ పోర్టర్సు యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా కార్యదర్శి. పరీఫ్. కార్గో మేస్త్రీలు జాని, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

పతి కోసం సతి ఇంటింటి ప్రచారం

భూపేష్‌కు అండగా నిలవాలని 'జ్యోతి' వినతి- చేరికలపై మాజీ ఎమ్మెల్సీలు ప్రత్యేకదృష్టి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేయనున్న చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి గెలుపుకు ప్రతిఒక్కరు అండగా నిలవాలంటూ ఆయన సతీమణి చదిపిరాళ్ల జ్యోతి ఎర్రగుంట్ల ప్రాంతంలో ఇంటింటి ప్రచారంలో నిమగ్నమయ్యారు. శుక్రవారం పురపాలిక పరిధిలోని రాణివనం ప్రాంతంలో జ్యోతి ప్రతి గడప తలుపులు తట్టారు. పార్టీ ప్రచురించిన మేనిఫెస్టో కరపత్రాలను అందించి ఈమారు ఎన్నికల్లో తమకు భాసటగా నిలవాలని ఓటర్లను అభ్యర్థించారు. తద్వారా నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. ఓవైపు భూపేష్‌రెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా క్షణం తీరిక లేకుండా ప్రచారంలో ఉండగా ఆయనకు తమవంతు తోడ్పాటుగా మరోవైపు తల్లి సరస్వతమ్మ, భార్య జ్యోతి కూడా ప్రచారపర్వంలో మునిగితేలడం గమనార్హం. అలాగే మాజీ ఎమ్మెల్సీలు భూపేష్ తండ్రి దేవగుడి నారాయణరెడ్డి, పినతండ్రి శివనాథరెడ్డితో పాటు ఎర్రగుంట్ల మండల పార్టీ పర్యవేక్షకులు జయరామిరెడ్డి పార్టీలో చేరికల అంశంపై పూర్తిగా దృష్టి సారించి వర్గ బలోపేతానికి కృషి చేస్తున్నారు. శుక్రవారం రాణివనంలో జ్యోతికి ఆ ప్రాంత మహిళలు సాదరస్వాగతం పలికారు. స్థానిక పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తొలుత ఇక్కడి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రచారంలో జ్యోతి ఓ బజ్జీల దుకాణంలో వడలు వేసి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ బాధ్యులు సంజీవరెడ్డి, మండల బాధ్యులు మాలెపాడు మోహన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు వడ్డెమాని వెంకటశివారెడ్డి, జనసేన కన్వీనర్ జగదీష్‌తో పాటు స్థానిక నాయకులు మస్తాన్, హాజీ, సలీం, రియాజ్, మహ్మద్, ఖాదర్‌బాషా, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష - పేదలకు శ్రీరామరక్ష

విశాలాంధ్ర-వేంపల్లె: ముఖ్యమంత్రి జగన్ ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష పేదలకు శ్రీరామరక్ష వంటిదని వేంపల్లి ఎంపీపీ లక్ష్మీ గాయత్రి పేర్కొన్నారు. వేంపల్లి పంచాయతీ పరిధిలో శుక్రవారం ఏడు సచివాలయాల పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ ప్రతి పేద కుటుంబానికి కార్పొరేట్ ఆసుపత్రుల తరహాలో ఖరీదైన వైద్యం అందించాలన్నదే ముఖ్యమంత్రి జగన్ ఉద్దేశం ఉన్నారు. దేశంలో ఎక్కడా చేపట్టిన విధంగా ఆంధ్రప్రదేశ్లో ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. పేదల ముంగిటకే వచ్చి వైద్య సేవలు అందించడం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ స్వాతి సాయి, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

విశాలాంధ్ర-పులివెందుల: వికలాంగుల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమని ఆ పార్టీ పులివెందుల అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యుడు కేతిరెడ్డి తిరుపాల్‌రెడ్డి తెలిపారు. అనంత పురం కదిరి ప్రాంతానికి చెందిన న్యూక్రాంతి అసోసియేషన్ అధ్యక్షుడు ఇంతియాజ్ పులివెందులలో ఆయన్ను కలుసుకు న్నారు. ఈ సందర్భంగా తిరుపాల్‌రెడ్డి మాట్లాడుతూ కదిరి ప్రాంతంలో వికలాంగులు ఉపాధి కల్పన, ఉద్యోగవకాశాలు, ట్రైసైకిళ్ల తదితర వాటిని కోరుతున్నారన్నారు. ఈ విషయాన్ని తాను మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. వారి సమస్యలు ఫోన్ ద్వారా వికలాంగులు వివరించారన్నారు. ఎన్నికల లోపు ఒక్కసారి తమ పార్టీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డికి అపాయింట్‌మెంటు ఇప్పిస్తే తమ సమస్యలను విన్నవించుకుంటామని వికలాంగులు చెప్పినట్లు తిరుపాల్‌రెడ్డి వెల్లడించారు. వీలైనంత వరకు వారిని షర్మిలారెడ్డితో అపాయింట్‌మెంటు ఇప్పించే విషయాన్ని తమ పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్తా నన్నారు.

అంకాలమ్మ విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - సుండుపల్లె : మండలం లోని పెద్దినేని కాలువ గ్రామపంచాయతీ చెరుకువాండ్ల పల్లెలో కానిస్టేబుల్ పసు పుల కృష్ణయ్యా దంపతులు, వెంకటనాగులు కుటుంబ సభ్యులు శుక్రవారం అంకాలమ్మ విగ్రహ ప్రతిష్ట కార్య క్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా కొట్టారు ఈ సందర్భంగా వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట నియోజకవర్గ నాయకులు యర్రపరెడ్డి అజయ్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు యర్రపురెడ్డి అజంత రాణి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పంచాయతీతోపాటు మం డల నలుమూలల నుండి భక్తులు హాజరయ్యా రు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీటీసీ రమణ,శివప్రసాద్ రెడ్డి,నాగేంద్ర,నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన శ్రీరంగని బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో నిర్వహించిన శ్రీరంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం విజయవంతంగా ముగిశాయి. ప్రతి ఏటా ఫిబ్రవరిలో స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ క్రమంలో గత నెల 22వ తేదీ నుంచి మార్చి ఒకటో తేదీ వరకు ఉత్సవాలు నిర్వహించారు. చివరిరోజున హంస వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యులు శిరిగిరెడ్డి రామమునిరెడ్డి దంపతుల పేరిట సీనియర్ పాత్రికేయులు సుబ్బరాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన అవసరం

విశాలాంధ్ర -కడప : శుక్రవారం నాడు కడప నగరంలోని చెమ్ముమియాపేట బాలికల ఉన్నత పాఠశాలల మరియు గాంధీనగర్ మున్సిపల్ హై స్కూల్ అదేవిధంగా శ్రీహరి డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు బ్యాంకింగ్ రంగం పైన సైబర్ నేరాలు మరియు ఆర్థిక అక్షరాస్యత పైన అదే విధంగా బ్యాంకింగ్ లావాదేవుల పైన అవగాహన కల్పించి వారికి క్విజ్ పోటీలు, ఎస్సే రైటింగ్ కార్యక్రమాలు నిర్వహించి అందులో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు రిజర్వ్ బ్యాంకు ఆర్థిక సహకారంతో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు నగదు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు అందజేసి వారిని ప్రోత్సహించడం జరిగింది. రానున్న కాలంలో సైబర్ నేరాలు గురించి అవగాహన పెంపొందించుకొని వాటికి దూరంగా ఉండాలన్నారు అదేవిధంగా విద్యార్థుల కు చదువుతోపాటు సమాజం పైన వ్యవస్థల పైన సంపూర్ణ అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మేరీ, సుజాతమ్మ పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల ఎంపీడీవోగా జాషువ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎ.జాషువ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన రైల్వే కోడూరులో ఎంపీడీవోగా పనిచేస్తూ ఎన్నికల బదలీలలో భాగంగా ఇక్కడికి వచ్చారు. ఇంతకుమునుపు ఇక్కడ ఎంపీడీవోగా రంతుల్లయ్య బాధ్యతలు నిర్వహించారు.

నిరుపేదలకు అన్నదానం

విశాలాంధ్ర- పోరుమామిళ్ళ రూరల్ : మండలం లోని రామ య్యపల్లె ఎస్టి కాలనీలో ఉన్న నిరుపేద లకు శుక్రవారం వివేకానంద ఫౌండే షన్ సంస్థ ఆధ్వర్యంలో అన్నదా నం చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ కార్యదర్శి నాలి ఈశ్వరయ్య మాట్లాడు తూ రెడ్డికొట్టాల గ్రామానికి చెందిన శకునాల నారాయణమ్మ తృతీయ వర్ధంతి సందర్భంగా ఈ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. పుట్టినరోజులు, పెళ్లి రోజులు మరేదైనా కార్యాలయ రోజున ఇలాంటి పేదలకు అన్నదానాలు, వస్త్రధానాలు, చేయడం వల్ల మానవత్వానికి ప్రతీకలుగా నిలుస్తా యన్నారు.